జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 15 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 250 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:17 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

**సీఎస్‌తో ఎడిబి ప్రతినిధుల చర్చలు**

హైదరాబాద్,నవంబర్14(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిగతా1 2లో..

## మేడారం జాతకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**ఈనెల 16 నుంచి ప్రత్యేక సర్వీసులు**

హనుమకొండ,నవంబర్14(ప్రజాజ్యోతి): తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిన మేడారం జాతరకు భక్తులందరూ సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకుని మిగతా 2లో..

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న తరుణంలో, ముఖ్యమైన వార్తలు వెలువడుతున్నాయి. 243 స్థానాల అసెంబ్లీలో 200కుపైగా స్థానాల్లో విజయం సాధించే దిశగా ఎన్డీఏ దూసుకెళ్లోంది. ఇవి రాష్ట్ర పాలక పార్టీ స్పష్టమైన చిత్రాన్ని వెల్లడిస్తున్నాయి. ఇప్పుడు వెలువడుతున్న ఫలితాల ప్రకారం, పోటీ ఏకపక్షంగా, స్పష్టమైన దిశను తీసుకుంది. ఎన్డీఏ కూటమి 200కుపైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, మహా కూటమి 50 స్థానాలకు అటు ఇటుగా కొట్టుమిట్టాడుతోంది.

# అఖండ మెజారిటీ

## కొత్త చరిత్రను సృష్టించేలా విజయం

## మరోసారి సీఎంగా నీతీశ్ కుమార్

- 203చోట్ల ఎన్డీఏ జయభేరి
- కుప్పకూలిన మహాగఠ్‌బంధన్
- విపక్ష కూటమికి 34 స్థానాలే
- అభివృద్ధి నినాదానికే ప్రజలు జై..



**రాఘోపూర్,నవంబర్14(ప్రజాజ్యోతి):** బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ దూసుకెళ్తున్న వేళ హిందూస్థానీ అవామ్ మోర్చా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నీతీశ్ కుమార్ మరోసారి బిహార్ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. మొత్తం 243 స్థానాలకుగాను 203 చోట్ల జయభేరి మోగించింది. ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్ బంధన్ కూటమిని నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. విపక్ష కూటమి 34 స్థానాలకే పరిమితమైంది. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నెలకొల్పిన జనసూరజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవలేకపోయింది. బిహార్ ప్రజలు మరోసారి అభివృద్ధి నినాదానికే జై కొట్టారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలదన్నేలా ఎన్డీఏ కూటమికి అద్భుత విజయాన్ని కట్టబెట్టారు. 243 అసెంబ్లీ స్థానాల్లో సాధారణ మెజారిటీకి 122 సీట్లు అవసరం కాగా, ఏకంగా 203 స్థానాల్లో విజయాన్ని కట్టబెట్టారు. బీజేపీ, జేడీయూ, ఎల్జేపీ-రామ్‌విలాస్ పాసవాన్, హిందూస్తానీ ఆవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్‌మోర్చా పార్టీలు ఎన్డీఏ కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. బీజేపీ, జేడీయూ చెరో 101 స్థానాల్లో మిగతా 12లో..

# హిల్స్‌పై హస్తం పాగా



జూబ్లీహిల్స్ విజయం మా బాధ్యతను మరింత పెంచిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విజయం కాంగ్రెస్ పాలనపై ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేసిందని, తమ బాధ్యతలను పెంచిందని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరడంతో ఓట్ల శాతం పెరిగిందని తెలిపారు. విజయానికి కారణమైన ప్రజలకు, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు చెప్పిన రేవంత్, గెలుపు లేదా ఓటమికి పొంగిపోకుండా, ప్రజల తరఫున నిలబడి పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యమని స్పష్టం చేశారు.


## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

- భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు
- రెండోస్థానంలో నిలిచిన మాగంటి సునీత
- డిపాజిట్ కోల్పోయిన బీజేపీ అభ్యర్థి

- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది
- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్‌రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా
- కెటిఆర్, హరీష్‌లు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్‌యాదవ్‌కు అభినందనలు, సన్మానం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడి

**హైదరాబాద్,నవంబర్14(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. మిగతా 2లో..

## జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు



**హైదరాబాద్,నవంబర్14(ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పదిరౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం. ఈ విజయంతో మిగతా 2లో..

### నియోజకవర్గం ప్రజల వెన్నంటే ఉంటా

- విజయం అందించిన ప్రజలకు నవీన్ కృతజ్ఞతలు
- వచ్చే ఎన్నికల్లో వందసీట్లు సాధిస్తాం
- జూబ్లీహిల్స్ విజయంపై టీపీసీసీ చీఫ్

హైదరాబాద్,నవంబర్14(ప్రజాజ్యోతి): నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయనని జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడలో విలేకర్లతో మాట్లాడుతూ.. అధిక బ్జడెట్ తీసుకువచ్చి.. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన మిగతా 12లో..

# నెలాఖరులోగా డాక్యుమెంట్లు సిద్ధం చేయాలి

## హైదరాబాద్‌లోనూ నైట్ ఎకానమీ కొత్త పుంతలు



### హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌ల ఏర్పాటు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- డిసెంబర్ 8, 9న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- శాఖల వారీగా పాల పాలసీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఏర్పాట్లు, పాలసీ రూపకల్పనపై రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,నవంబర్14 :** డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సమ్మిట్ గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమావేశానికి మిగతా 2లో..

### స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

**అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి హాజరు**

**హైదరాబాద్, నవంబర్14(ప్రజాజ్యోతి):** పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని పిటిషనర్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అలాగే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పిటిషనర్ ఎమ్మెల్యే మిగతా 2లో..

### జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉపఎన్నిక

- అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది
- ఓటమితో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణ

**హైదరాబాద్,నవంబర్14(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ మిగతా 12లో..

# సంపాదకీయం

## బీహార్ ఫలితాలు రాహుల్‌కు గట్టి గుణపాఠం!

బీహార్ ఎన్నికల ఫలితాలు మొత్తం కేవలం మోడీ, అమిత్ షాల వ్యూహంలోనే నడిచాయి. వారిద్దరే ప్రధాన ప్రచారకులుగా ముందుండి నడిచారు. నితీశ్ కుమార్‌ను ముందు నిలబెట్టి యుద్ధం చేసింది ఈ ఇద్దరే అని చెప్పడంలో సందేహం లేదు. నిజానికి బిజెపికి పూర్తి మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నా, నితీశ్‌ను వదులు కోరాదన్న నిర్ణయంతో ముందుకు సాగిన తీరు చూస్తే..బిజెపి వ్యూహం అర్థం చేసుకోవచ్చు. అన్నింటికి మించి సర్ తో లాపతా లేని ఓటర్లను తొలగించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం కూడా బిజెపిదే. బీహార్‌లో చొరబాటుదారులు ఓటర్లుగా మారి శాసించే స్థాయికి వచ్చారు. ఇది బెంగాల్, బీహార్‌ల్లోనే ఎక్కువ శాతంగా ఉంది. దీనిని బిజెపి బాగా అధ్యయనం చేసింది. ఇలా దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులు బీహార్‌లో, బెంగాల్లో ఉండకుండా చేసేందుకు పక్కా ప్రణాళిక రచించి సాహసోపేతంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిజానికి రాహుల్ దీనిని స్వాగతించి ఉంటే ఆయన ప్రతిష్ట పెరిగేది. కానీ అలా చేయకపోవడం వల్ల ఆయన పట్ల ప్రజల్లో కూడా వ్యతిరేకత వచ్చింది. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని ఓట్ చోరీ పేరుతో రాహుల్ చేసిన యాగీ అంతాఇంతా కాదు. పక్క ఇంట్లో దొంగ ఓట్లు ఉన్నాయని తెలిసినా ఏమీ చేయలేని ప్రజలు ఎన్నికల సంఘం వాటిని తొలగిస్తే స్వాగతించారు. అలాగే వాటి తొలగింపును వ్యతిరేకించిన రాహుల్‌ను తిరస్కరించారు. చోరీ ఓట్ల గురించి సుప్రీంలో కేసు వేశారు. తొలగించిన వారిలో ఒక్కరు కూడా తమ ఓటు పోయిందని అఫిడవిట్ దాఖలు చేసినా సమీక్షిస్తామని సుప్రీం తెలిపింది. అలా ఓట్లు పోయినవారితో అఫిడవిట్ వేయాలని రాహుల్‌కు సుప్రీంకోర్టు సూచించినా..ఆ పని చేయలేకపోయారు. ఎందుకంటే తొలగించిన ఓట్లలో ఉన్నవారంతా చనిపోయినవారు, లేదా బీహార్ వదిలి వెళ్లిన వారు లేదా దొంగతనంగా ఓటర్లుగా చేరిన వారని తేలిపోయింది. అందుకే రాహుల్ ఓట్ చోరీ ప్రచారం ఫలించలేదు. రాహుల్‌తో ఘట్‌బంధన్ పెట్టుకున్న తేజస్వీ యాదవ్ కూడా నిండా మునిగారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్‌ది ధృతరాష్ట్ర కౌగిలి. దానిలో ఎవరు కూడా ఇమడలేదు. వంశపారంపర్య పార్టీగా అనేక సార్లు అధికారం వెలగబెట్టింది. తమ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మాట్లాడకుండా బిజెపిని ఎండగడుతూ పోవడం కూడా కాంగ్రెస్‌కు, దాని వెంట ఉన్న పార్టీలను దెబ్బ కొట్టింది. బాగా లోతుగా విశ్లేషిస్తే...ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రయిక్స్, ఓటర్ల సవరణ వంటి కీలక అంశాలన్నింటినీ ఏదో రకంగా కాంగ్రెస్ వ్యతిరేకంచడమో లేదా తిరస్కరించడమో జరిగింది. బీహార్ రెండోదశ ఎన్నికలకు ముందు ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపైనా కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇది నిఘా వైఫల్యం అని విమర్శించింది. నిజానికి అంతకుముందే భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిని ప్రస్తుతించలేకపోయారు. ఎవరు అధికారంలో ఉన్నా నిఘా అన్నది కొనసాగుతుంది. కానీ ఇవేవీ తెలియ కుండా బురదజలలే రాజకీయాలను రాహుల్ ముందుకు తీసుకుని వచ్చారు. ఇదికూడా ప్రజల ఆగ్రహానికి కారణమయ్యింది. అందుకే బీహార్‌లో ప్రతిపక్ష మహాగట్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదా మని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారనే చెప్పాలి. ఎంతగా అంటే మళ్లీ మాట్లాడ కుండా కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు బీహార్‌లో పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. ఎన్‌డిఎ కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ ఎన్నికల్లో తమదే విజయం అంటూ చెప్పుకున్న ప్రతిపక్ష మహాగట్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేక పోవడం గమనార్హం. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందింది. ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ఇవన్నీ కూడా కాంగ్రెస్, రాహుల్ అనుసరించిన జాతి వ్యతిరేక చర్యలుగా ప్రజలు భావించారు. దేశంలో కొత్తనీరు వస్తోంది. వారంతా దేశం ఏ దిశగా పయనిస్తుందో చూస్తున్నారు. ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తున్నారు. ఈ సమయంలో మోడీతో రాహుల్‌ను పోల్చుకున్నప్పుడు వారు తప్పకుండా మోడీవైపు ఉన్నారు. అలాగే లాలూ పరిపాలనా కాలాన్ని, నితీశ్ వ్యవహార శైలిని కూడా గమనిస్తూ వచ్చారు. బీహార్‌లో గత రెండు దశాబ్దాలుగా నితీశ్ కుమార్ ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు. ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ముఖ్యమంత్రి స్థానంలో మాత్రం నితీశ్ కొనసాగుతున్నారు. 2014-2015లో ఒక ఏడాది మినహా గత 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి నితీశ్ తప్పుకోవడం లేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి ఎక్కువ స్థానాలు వచ్చినా, ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినా నితీశ్ మాత్రం సీఎంగానే కొనసాగుతున్నారు. అయితే ఈసారి నితీశ్ పార్టీ గెలుపు కష్టమని చాలా మంది అంచనా వేశారు. వయస్సు అయిపోయిందన్నారు.. ఈసారి కష్టం అన్నారు. అయినా నితీశ్ మాత్రం ఎన్‌డిఎ ఛత్రం కింద అయితినే విజయం సాధ్యమని నమ్ముకున్నారు. ఎన్నో కలుమత రాజీకాలతో నిండిన బీహార్ రాజకీయాల్లో నితీశ్ తిరుగులేని నేతగా నిలిచారు. సాధారణ కుర్మీ కుటుంబంలో జన్మించిన నితీశ్, చిన్నప్పుడు రాజకీయాలకు చాలా దూరంగా ఉన్నారు. అయితే 1970ల చివర్లో జేపీ ఉద్యమంతో ప్రజా జీవనంలోకి అడుగుపెట్టిన నితీశ్ రాజకీయ ప్రయాణం ఓ విజయగాథగా మారింది.

నితీశ్ ఎదుగుదల ఒక్కరోజులో జరగలేదు. నిశ్శబ్దం, పట్టుదల, కష్టపడి పనిచేయడం.. ఇవే ఆయన్ని ముందుకు నడిపించాయి. పాత వారిని వదులుకోవడం, కొత్త కూటములు కట్టడం, మళ్లీ పాత వాటిలోకి తిరిగి పోవడం.. నితీశ్ నిర్ణయాలు ఎప్పుడూ ధైర్యంగా, ఊహించని విధంగా సాగాయి. ఎప్పుడు ఏ కూటమిలోకి వెళ్లాలి, ఏ సమయంలో ఏ కూటమి నుంచి బయటికి రావాలి అనేది నితీష్ కుమార్ బాగా అధ్యయనం చేశారని చెప్పొచ్చు. అందుకే ఎన్‌డిఎలో ఉండడం, వెళ్లిపోవడం జరిగింది. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా నితీశ్ అడుగు ముందుకే పడింది. బీహార్ వాసుల జీవితాలను కొంతమేరకు అయినా మెరుగు పరిచిన నాయకుడిగా నితీశ్ మన్ననలు అందుకున్నారు. రాష్ట్రంలో వైద్య, విద్య ప్రమాణాలను మెరుగు పరిచారని పేరు సంపాదించారు. లాలూ హయాంలో మొత్తం కుటుంబపాలన సాగింది. లాలూ లేదంటే రబ్రీ కాదంటే ఇప్పుడు తేజస్వీ వచ్చారు.

కాంగ్రెస్‌లో కూడా అదే కనిపిస్తోంది. ఇవన్నీ కూడా బిజెపి బాగా అధ్యయనం చేసి ప్రచారం చేసింది. తగిన వ్యూహం పన్నింది. అందుకే గతం కన్నా మిన్నగా బిజెపి సీట్లను గెలుచుకోగలిగింది. తనకు తిరుగులేదని చాటింది. అన్నింటికి మించి బిజెపి దేశం కోసం పనిచేస్తుందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించదని రుజువు చేసుకుంది. రాహుల్ ఈ ఫలితాలతో అయినా తన వ్యూహం మారిస్తే మంచిది. ఇకపోతే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిశోర్ తానే రంగంలోకి దిగి దెబ్బ తిన్నారు. ప్రశాంత్ కిశోర్‌కు వ్యూహాలే తప్ప అమలు చేసేందుకు తగిన ముఖపరిచయం లేదు. అందుకే ఎన్నికల వ్యూహం బెడిసి కొట్టింది. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు, ముఖ్యంగా రాహుల్‌కు గుణపాఠం కావాలి.

# నెలాఖరులోగా డాక్యుమెంట్లు సిద్ధం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని పలు అంశాల మీద చర్చించారు. సమీక్షలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించుకుంటున్నాం. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలి. డిసెంబర్ 9 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకోబోతున్నాం. తెలంగాణ భవిష్యత్ కు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది. పాలసీ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుంది. శాఖల వారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ నెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి. ఈ గ్లోబల్ సమ్మిట్ కు వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానించండి. వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో సెక్యూరిటీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్ రూపొందిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ ఆధారంగానే భవిష్యత్తులో నిర్ణయాలు ఉంటాయమని పేర్కొన్నారు. పాలసీ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుందన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు ఈ నెలాఖరులోగా డాక్యుమెంట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్‌కు వివిధ దేశాల నుంచి ప్రముఖ ప్రతినిధులను ఆహ్వానించాలని అధికారులకు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇది దేశంలోనే అత్యంత ఆధునిక నగరంగా రూపుదిద్దుకుంటోందని, మూసీ నది పునరుజ్జీవం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయ్, సియోల్‌లలోని రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్‌లోనూ నైట్ ఎకానమీ కొత్త పుంతలు తొక్కుతుందని వెల్లడించారు. డ్రైపోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్‌ల మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలకమైన ప్రాజెక్టులను కూడా చేపడుతున్నట్లు తెలిపారు.చైనా+1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ రాష్ట్రమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి అంతర్జాతీయ వర్సిటీలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో రహదారులకు ఎక్కువగా నేతల పేర్లుంటాయని, కానీ హైదరాబాద్‌లో ఆ సంప్రదాయాన్ని మార్చాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ కంపెనీల పేర్లు పెడతామని, తెలంగాణను 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. దాన్ని సాధించడానికి గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామని పిలుపునిచ్చారు. అమెరికా-ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సు ప్రారంభంలో ఆయన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించారు.

# హిల్స్‌పై హస్తం పాగా



మొదటిపేజీ తరువాయి..

నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుపున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్ఎస్ గోపినాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది.వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. ఇకపోతే నవీన్ యాదవ్ 2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19శాతం ) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు



మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

## ఎంఐఎం మద్దతుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్14(ప్రజాజ్యోతి): ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని.. తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. జూబ్లీహిల్స్‌లో తాము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదని... స్వాతంత్ర్యం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో ఓటమిని విశ్లేషించుకుంటామని అన్నారు. ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును తాము శిరసా వహిస్తామన్నారు. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేశాడని అనుకూలంగా ఆయనకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండు పార్టీలు కూడా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాయని ఆరోపించారు.

## రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

మొదటిపేజీ తరువాయి..

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మూసి నది సుందరీకరణ, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి, రాష్ట్రంలో రోడ్ల విస్తరణ తదితర ప్రాజెక్టులపై ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ లో సివరేజ్ ప్లాంట్ ల నిర్మాణం. రోడ్ల విస్తరణ, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ అనుసంధానం, టి.ఎస్.ఆర్.టి.సి, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి లలో చేపట్టే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ వివరాలు, ఆర్థిక పరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. పరస్పర సహకారంతో నిర్దేశిరచిన ప్రాజేక్టులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనువైనదని దేశంలో ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్ గా ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, టిజిఐఐసి డైరెక్టర్ శశాంక, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

మొదటిపేజీ తరువాయి..

మొక్కులను సమర్పించుకునేందుకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ నుంచి స్పెషల్ బస్సులను నడిపిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మేడారం జాతర సందర్భంగా వరంగల్ రీజియన్ భక్తుల సౌకర్యార్థం హనుమకొండ నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు ఈనెల 16ఆదివారం నుంచి నడపడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి భక్తుల రద్దీకనుగుణంగా మేడారంకు బస్సులు నడపబడుతుందని, మేడారం ప్రత్యేక బస్సుల ఆపరేషన్ నిర్వహణకు హనుమకొండ బస్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు 24 గంటలు ప్రయాణికుల సేవలకు అందుబాటులో ఉంటారని, అన్ని ఎక్స్?ప్రెస్, పల్లెవెలుగు బస్సులలో మహిళలకు, ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందన్నారు. ఉచిత ప్రయాణానికి అనుమతించబడుతుందని కావున మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని సురక్షితంగా వారి మొక్కలను తీర్చుకోగలరని కోరారు.

## స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

మొదటిపేజీ తరువాయి..

కల్వకుంట్ల సంజయ్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. మరో ఇద్దరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, డాక్టర్ సంజయ్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం విచారించనున్నారు. తెల్లం వెంకట్రావుకు పిటిషనర్‌గా ఎమ్మెల్యే కేపీ వివేక్ ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే సంజయ్‌కి పిటిషనర్‌గా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఉన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను పిటిషనర్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామిన్ చేయనున్నారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన ప్రారంభమైంది. ఇది రేపు సైతం కొనసాగుతుంది. ఈ విచారణ స్పీకర్ సమక్షంలో జరుగుతోంది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై జగదీష్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కల్వకుంట్ల సంజయ్ అనర్హత పిటిషన్లు దాఖలు చేసిన విషయం విదితమే. గతంలో పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయిన అనంతరం ఈ విచారణ వాయిదా పడింది.

తెలంగాణ ప్రభుత్వము
మందమర్రి మునిసిపాలిటీ కార్యాలయం, మంచిర్యాల జిల్లా
టెండర్లు ఆహ్వానిస్తూ ప్రకటన
టెండరు నోటీస్ నెం. ఇ1/10/ఎంఎం/ఎంపిఎల్‌టిన్వై/2025-26, తేది: 14.11.2025
15వ ఎఫ్‌సి (గ్రాంట్స్) క్రింద రూ.10.00 లక్షల విలువ గల ఒక (01) పనిని చేపట్టుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నెం.ఇ1/10/ఎంఎం/ఎంపిటిఎల్వై/2025-26, తేది:14-11.2925 ప్రకారం సూచించిన విధంగా అర్హత గల సివిల్ కాంట్రాక్టర్లు మరియు సంస్థల నుండి మునిసిపల్ కమిషనర్, మందమర్రి మునిసిపాలిటీ వారిచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్‌లో 14-11-2025 నుండి 21-11-2025 వరకు అందుబాటులో ఉంటాయి. ఏదేని ఇతర వివరాల కొరకు మునిసిపల్ కమిషనర్/ మునిసిపల్ ఇంజనీర్, మందమర్రి, ఫోన్ నెం. 9849971283/ 9849986760 (లేదా) వెబ్‌సైట్ www.telangana e pro-curement.gov.in ను సంప్రదించగలరు. సం/- కమిషనర్, మందమర్రి మునిసిపాలిటీ
R.O.No.10633-PP/CL/ADVT/1/2025-26, Date:14.11.2025

## బెజ్జూర్‌లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



**బెజ్జూర్ నవంబర్15(ప్రజాజ్యోతి) :** బెజ్జూరు మండల కేంద్రంలో శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోస శంకర్ యాదవ్ , కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, శైలేష్ చారి, లక్ష్మణ్, షణ్ముఖ చారి, అంకన్న, అరుణ్, బాబురావు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణిని కుల దురహంకార హత్య చేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు కఠినంగా శిక్షించాలి

- ఈనెల 22న చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని పాడి బండ గ్రామపంచాయతీలో కరపత్రాలు విడుదల
- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, టిఏజిఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు నైతం రాజు

**సిర్పూర్ (టి) నవంబర్ 14, ప్రజా జ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం గేర్రె గ్రామానికి చెందిన శ్రావణి కుల దురాహంకా ర హత్యగురై నేటి వరకు న్యాయం జరగకపోవడంతో హత్యకు గురై మరణించిన శ్రావణి కి న్యాయం చెయ్యాలని డివైఎఫ్ఐ,టిఏజిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 22న చలో కలెక్టరేట్ జయ ప్రదం చేయాలని ఆసిఫాబాద్ మండలం పాడిబండ గ్రామపంచా యతీలో కరపత్రాలువిడుదల చేసి న డివైఎఫ్ఐ,టిఏజిఎస్ సంఘాల జిల్లా నాయకులు గొడిసెల కార్తీక్, నైతం రాజు, అనంతరం వారు మాట్లాడుతూః గత నెల 18వ తేదీన దహేగం మండలం గేరె గ్రామంలో జరిగిన కుల దురంకా రణ హత్య జరిగినేటి వరకు న్యాయం జరగకపోవడంతో నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి నింది తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 242 కుల దురంకర హత్యలు జరిగా యని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బాధ్యులకు న్యాయం చేయాలని అన్నారు. మరణించిన శ్రావణి కుటుంబంనీకి 25 లక్షల ఎక్స్రేషన్ 5 ఎకరాల సాగు భూమి ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ



ఉద్యోగం ఇవ్వా లని డిమాండ్ చేశారు.గేరే గ్రామంలో జరిగిన కుల దూర అహంకార హత్యకు నిరసనగా 22 తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిడం కైలాష్. ఉయిక వేణు. కుమురం గ్రామ పటేల్ జలపతి కుమురం శ్రీను నవిన్ తదితరుల పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం మంచిర్యాల నుంచి శబరికి ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలి

– బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి





**మంచిర్యాల, 14, నవంబర్ (ప్రజాజ్యోతి) :** అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం మంచిర్యాల నుంచి శబరికి ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని చేయాలని అలాగే కేరళ ఎక్స్ప్రెస్ కు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి కోరారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి సికింద్రాబాద్ రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. మంచిర్యాల పట్టణం 2 టౌన్ కి 3.5 కోట్ల రూపాయలతో రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసినందుకు, మంచిర్యాలలో వందే భారత్ రైలుకు హాల్టింగ్ కల్పించినందుకు జీఎం కు జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. మార్వాడీ ప్రగతి సమాజ్ వినతి మేరకు చెన్నై సెంట్రల్ నుంచి భగత్‌కి కోటి (రాజస్థాన్) వరకు నడుస్తున్న రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ కల్పించాలని జీఎంకు వినతి పత్రం అందజేశారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### భవన నిర్మాణ సంఘం జాక్ నాయకులు




**మంచిర్యాల, 14, నవంబర్ (ప్రజాజ్యోతి) :** భవన నిర్మాణ కార్మిక సంఘాల మంచిర్యాల జిల్లా జెఎ సి ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల లో సమావేశం ను నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి పోశం అధ్యక్షతన మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కొంకుల రాజేష్, టి యు సి ఐ జిల్లా గౌరవ అధ్యక్షులు దేవరాజు లు మాట్లాడుతూ సీఎస్ సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉప సంహరించాలన్నారు. సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, రెన్యువల్ కానీ 13 లక్షల వెల్ఫేర్ బోర్డు కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని, పెండింగ్ క్లెయిమ్స్ కు నిధులు విడుదల చేయాలనీ పెట్టిన తీర్మానాన్ని అన్ని సంఘాలు బలపరుస్తు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ఈ నెల 25 న జిల్లా కలెక్టరేట్ల వద్ద జేఏసీ ధర్నాలు డిసెంబర్ 5న చలో లేబర్ కమిషన్ ఆఫీస్ హైదరాబాద్ ఇతర అన్ని రకాల నిర్మాణరంగా కార్మికులు కర్షకులు మరియు అన్ని యూనియన్లు కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అగ్గు మహేష్, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి యోసేపు, జిల్లా నాయకులు ఆవునూరి రాజు, రామగిరి వెంకన్న, లింగంపల్లి లింగన్న, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ స్పాట్‌ల పరిశీలనతో ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి




**కోల్ బెల్ట్ (ఆర్కేపీ),నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** మందమర్రి సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా చోటుచేసుకున్న బ్లాక్ స్పాట్‌లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పర్యవేక్షణలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, మున్సిపల్,ఆర్ అండ్ బి,ట్రాఫిక్ శాఖల అధికారులు కలిసి పరిశీలించారు. శ్రీనివాస గార్డెన్,బొక్కలగుట్ట రహదారిపై స్పీడ్ బ్రేకర్లు,సైన్ బోర్డులు, లైటింగ్ వంటి భద్రతా చర్యల అమలుపై చర్చించి సంబంధిత శాఖలకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు, రైతులు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో కూడా ప్రమాదాల నివారణ చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా అధికారుల ఆకస్మిక దాడి



**మంచిర్యాల రూరల్ నవంబర్14 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నగరంలోని సబ్–రిజిస్ట్రార్ కార్యాలయం లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల విషయమై వచ్చిన పలు ఆరోపణల నేపథ్యంలో అనిశా (విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్ మెంట్) అధికారులు నేడు ఆకస్మికంగా దాడులు నిర్వ హించారు. తనిఖీలతో కార్యాలయంలో ఒక్కసారిగా ఆందోళన వాతావరణం నెలకొంది. ప్రజల నుండి అధి కార రుసుములకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, నాన్ లే అవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ పై పలు పత్రికలలో వచ్చిన కథనాలు ఆరోపణలు పెరుగుతున్న నేపథ్యంలో నిజానిజాలు తెలుసుకునేం దుకు అధికారులు ఈ సడన్ రైడ్ నిర్వహించినట్లు తెలిసింది. అవినీతి నిరోధానికి విభాగం ప్రత్యేక దృష్టి : అనిశా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలు పారదర్శ కంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుని ఆకస్మిక తనిఖీల సంఖ్యను పెంచినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఇతర ప్రభుత్వ శాఖలపై కూడా ఇదే తరహా విచారణ చర్యలు తీవ్రంగా కొనసాగుతాయని అధికారులకు తెలిపే ఉదాహరణ. ప్రజల సహకారం అవసరం:అవినీతి నిర్మూలనలో ప్రజల పాత్ర కూడా కీలకం అని అధికారులు పునరుద్ఘాటించారు. లంచం కోరే లేదా దళారుల ఒత్తిడి తెచ్చే సందర్భాల్లో వెంటనే ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అనిశా డీస్పీ మధు తెలిపారు.




## తపాలాపూర్‌లో పునరావాసం కల్పించాలి



**జన్నారం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం లోని తపాలాపూర్ శివారు సర్వే నెంబర్ 78లో ప్రభుత్వం పునరావాసం కల్పిస్తే ఊరుని విడిచిపెడుతామని కవ్వాల టైగర్ జోన్ లోని తాళ్లపేట రేంజ్ పరిధిలో గల మల్యాల గిరిజనులు తెలిపారు. శుక్రవారం మల్యాల గ్రామంలో విలేకరులతో వారు మాట్లాడుతూ గత సంవత్సరం ఫారెస్ట్ ఆఫీసర్లు తమను మంచిర్యాల సమీపంలోని ముల్కల్ల కు తీసుకెళ్లి అక్కడి భూమిని చూపించి ఇక్కడనే పునరావాసం కల్పిస్తామని హమీనిచ్చారని తెలిపారు. సంవత్సరం గడిచిన పునరావాసం విషయంలో అటవీ అధికారులు మాట నిలుపుకోలేదని విమర్శించారు. ఎన్నో ఏళ్ల నుండి 70 కుటుంబాలు నివాసముంటున్న మల్యాల గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని దీనికి అటవీ అధికారులు అడ్డుగా మారారని గ్రామానికి చెందని పడితె భీమన్న,అరే చిన్నయ్య,మడితే నర్సయ్యలు ఆరోపించారు. 2005లో మేము జన్నారం మండలం తపాలపూర్ శివారులోని సర్వే నెంబర్ 78లో భూమిని చదును చేశామని అప్పుడు 40 మంది పై అటవీ అధికారులు కేసులు నమోదు చేసారని తెలిపారు. తాము చదును చేసిన తపాలాపూర్ శివారులో పునరావాసం కల్పిస్తే మల్యాల నుండి బయటకు వచ్చేందుకు సిద్దంగా ఉన్నామని లేనిచో ఇక్కడనే ఉంటామని తెలిపారు. ఈ సమావేశం లో గ్రామానికి చెందిన యువకులు, మహిళా లు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే పోలీసుల ధ్యేయం

– మహిళల భద్రత కోసం ముందస్తు చర్యలు – పార్కుల నుంచి కాలేజీల వరకు ప్రత్యేక నిఘా – నిర్మల్ షీ టీమ్ విస్తృత పహారా






**నిర్మల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో మహిళలపై జరిగే నేరాలను అరికట్టడం, మహిళలు అధికంగా ఉండే ప్రదేశాల్లో భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా నిర్మల్ షీ టీమ్ బృందం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది.జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో మహిళలు, బాలికలపై ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా షీ టీమ్ బృందాలు పార్కులు, స్కూళ్లు, కాలేజీలు, దేవాలయాలు, మార్కెట్లు, బస్ స్టాండ్లు, పబ్లిక్ ప్లేసులు వంటి ప్రాంతాల్లో విస్తృత పర్యటనలు నిర్వహిస్తున్నాయి. ఈ సందర్శనల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ మహిళల భద్రత, సైబర్ సెక్యూరిటీ, ఈవ్‌టీజింగ్ నివారణ చర్యలపై ప్రజలకు సూచనలు చేస్తున్నారు. అకతాయిలను నియంత్రించడానికి షీ టీమ్ ప్రత్యేక పహారా కొనసాగిస్తూ, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి, వెంటనే అదుపులోకి తీసుకొని మైనర్ ఆకతాయిలయితే, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తారు.మేజర్లపై మాత్రం సంబంధిత చట్టాల ప్రకారం పెట్టీ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటోంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో మహిళల భద్రత ఎల్లప్పుడూ మా తొలి ప్రాధాన్యం ఉంటుంది.మహిళల రక్షణ కోసం షీ టీమ్ ఎప్పుడూ అలర్ట్‌గా పనిచేస్తుంది. మహిళలపై వేధింపులు, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఆకతాయిలు ఎక్కడైన గమనించిన వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ హెల్ప్‌లైన్ 87126 59550 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## సాకేర గ్రామంలో అంగరంగ వైభవంగా ఆలయ వార్షికోత్సవం

**సోన్, నవంబర్ 14(ప్రజాజ్యోతి) :** సోన్ మండలం సాకెర గ్రామంలో శుక్రవారం రోజున శ్రీ శ్రీ రమా సహిత సత్యనారాయణ శివ పంచాయతన వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ నాల్గవ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి విశేష పూజలు, హోమం, వాసవి మాత పారాయణం, పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. 100 సార్లు రక్తదానం చేసిన గంగిశెట్టి ప్రవీణ్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## న్యాయవాదిపై దాడికి నిరసనగా కోర్టు విధులను బహిష్కరణ



**ఖానాపూర్ నవంబర్ 14 (ప్రజాజ్యోత) :** నిర్మల్‌లో ఇటీవల ఓ న్యాయవాది అనిల్ కుమార్ పై దాడికి నిరసనగా శుక్రవారం ఖానాపూర్ కోర్టు విధులను బహిష్కరించి న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజం సురేష్ మాట్లాడుతూ నిర్మల్‌లోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జరిగిన ఈ సంఘటనను ఖానాపూర్ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని పోలీసులు న్యాయవాది పి. అనిల్ కుమార్ వాహనాన్ని ధ్వంసం చేయడం సరి కాదని రక్షణ కల్పించాల్సిన పోలీసులు ఇలా బాధ్యతరహితంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు న్యాయవాదుల పై దాడి న్యాయ వ్యవస్థపై దాడి చేయడమేనని అన్నారు. ఈ సందర్భంగా తమ బార్ అసోసియేషన్ నిర్మల్ కు సంఘీభావంగా, పిలుపు మేరకు, ఈ చట్టవిరుద్ధమైన చర్యకు వ్యతిరేకంగా నిరసనను వ్యక్తం చేస్తూ బార్ అసోసియేషన్ 13నుంచి 17వరకు కోర్టు విధులను బహిష్కరించి నిరసనలో పాల్గొంటున్నామని తెలిపారు ఈ సంఘటన కు బాధ్యులైన పోలీసు సిబ్బంది పై అధికారులపై తక్షణమే క్రమశిక్షణా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజలింగం, న్యాయవాదులు మట్టేరి రాజశేఖర్, వెంకట్ మహేంద్ర, శివ,షబ్బీర్ పాష,సలీమ్ ఖాన్,షేక్ ఖదీర్, రచమల్ల అశోక్,ఎర్ర రవి, కదర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షులుగా బక్కశెట్టి లక్ష్మణ్




**ఖానాపూర్ నవంబర్ 14(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ లో గల తిమ్మాపూర్ మహాలక్ష్మి ఆలయ కమిటీ కార్యవర్గం శుక్రవారం జరిగింది గౌరవ అధ్యక్షులుగా కారింగుల గోపాల్ కిషన్ అధ్యక్షులుగా బక్కశెట్టి లక్ష్మణ్ ఉపాధ్యక్షులుగా మంత్రారాజ్యం దేవేందర్ తాళ్లపల్లి రాజా గంగన్న గుగ్గిళ్ల రాజేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ద్యావతి రాజేశ్వర్ కోశాధికారిగా కారంగుల రాములు ఉప కోశాధికారిగా పిస్పాటి వెంకటప్పయ్య సహకార దర్శిగా గోడ పురం సందీప్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తుమ్మనపల్లి లక్ష్మణ్ సంస్కృత కార్యదర్శిగా పచ్చిమట్ల సాగర్ గౌడ్ ముఖ్య సలహాదారులుగా గంజి నరసయ్య ఆకుల శ్రీనివాస్ బక్కశెట్టి కిషోర్ వెంకట మహేంద్ర కరప శ్రీనివాస్ సూర్యప్రకాష్ రెడ్డి కావలి సంతోష్ తుమ్మనపల్లి వెంకటరమణ అక్షంతల ప్రభాకర్ అమరవీణ శంకర్ గౌడ్ బుర్ర రాజారాం గౌడ్ జిఎల్ వి ప్రసాద్ కారింగుల సుమన్ కాసరపు మల్లయ్య లతోపాటు కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ రాము దాసరి రాజన్న గుగ్గిల శంకర్ గౌడ్ బక్కశెట్టి శ్రీనివాస్ సల్ల జలంధర్ కంకట జనార్ధన్ నల్ల రాజేశ్వర్ అమంద రాజు సింగు ప్రవీణ్ తదితరులు ఎంపికైనరు.

## జాప్రాపూర్ గ్రామంలో బాలల దినోత్సవం వేడుకలు



**సోన్, నవంబర్ 14(ప్రజా జ్యోతి) :** సోన్ మండలం జప్రాపూర్ ఉన్నత పాఠశాలలో చాచా నెహ్రూ 136 వ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి పరమేశ్వర్ బాల్య దశ గొప్పతనాన్ని ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని వివరించారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు మాడిపల్లి హరిహర నాథ్ పాడిన "పిల్లలు దేవుడు చల్లనివారే "అనే పాట అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయం ప్రజల విజయం




**లక్షెట్టిపేట, నవంబర్ 14(ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసి పటాకులు పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నవీన్ యాదవ్ విజయం కాంగ్రెస్ పార్టీపైన ప్రజల విశ్వాసంను మళ్లీ పెంచిందని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధిని కొనసాగించే నాయకుడు నవీన్ యాదవ్ అని కొనియాడారు. పార్టీని బలపరచడంలో ప్రతి కార్యకర్త శ్రద్ధగా పనిచేయాలని, ప్రజలకు దగ్గరగా ఉండే రాజకీయాలు కొనసాగించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఈ విజయాన్ని పార్టీ శ్రేణుల ఐక్యతకు గుర్తుగా తెలిపారు. సమైక్యంగా ముందుకు సాగి ప్రజల అభ్యున్నతికి మరింతగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీయె మెంబర్ అంకతి శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు, నాయకులు కంది మోహన్ రవీందర్ రావు, పెట్టం మల్లికార్జున్, ముత్తే సుధాకర్, గుండ శ్రీనివాస్, బైరమ్ వెంకటేష్, రాజు, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# పాట రూపంలో తిమ్మప్ప స్వామి చరిత్రను

- పాటను చిత్రీకరించడం ఎంతో సంతోషంగా ఉంది
- ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు





**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 14:** వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు మాట్లాడుతూ..జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్దకల్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం తిమ్మప్ప స్వామి డిసెంబర్ నెలలో జాతర సందర్భంగా స్వామి పై పాట దేవాలయ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం తిమ్మప్ప స్వామి పై పాటలను రాయడం రాసిన వ్యక్తి మన మండల వాసి అయినందుకు నేను ఎంతోగర్వపడుతున్నాను.అలాగే ఈ చిత్రీకరణ బృందానికి మరియు పాట రచయిత ముత్యాల నరసింహులు మద్దెలబండ గ్రామవాసి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, హరి,సిద్దయ్య,నరసింహ, సూరి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం

- సంబరాలు చేస్తున్న ఎర్రవల్లి మండల కాంగ్రెస్ నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 14:** జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ కి ఘనవిజయం రావడంతో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎరవల్లి చౌరస్తాలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో భారీగా బాణసంచా పేల్చి భారీగా సంబరాలు చేసుకున్నరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసులు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానంద రెడ్డి,ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వేముల శ్యామ్,మండల సీనియర్ నాయకులు సోమనాద్రి,మరియు ఉప సర్పంచ్ వెంకటన్న,అంజి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోమశిల అమరవీరుడు పరదేశి నాయుడు స్ఫూర్తి చిరస్థాయి జిల్లా పోలీసుల ట్రిబ్యూట్స్



**మహబూబ్‌నగర్, నవంబర్ 14 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిది )** సోమశిల ఘటనలో వీరమరణం పొందిన అమరవీరుడు పరదేశి నాయుడును మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు శుక్రవారం స్మరించారు. జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ మరియు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ బీ రత్నం పరదేశి నాయుడు ఫోటో మరియు విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ “1993 నవంబర్ 14న సోమశిల వద్ద జరిగిన ల్యాండ్‌మైన్ బ్లాస్ట్‌లో పరదేశి నాయుడు గారు సహా మొత్తం 9 మంది పోలీస్ సిబ్బంది మారణహోమానికి గురయ్యారు. ఈ ట్రాజిక్ ఇన్సిడెంట్‌కి 32 ఇయర్స్ అయినా, ఆ పెయిన్, ఆ మెమరీస్ పోలీస్ డిపార్ట్మెంట్‌కి ఇవాళ కూడా ఫ్రెష్‌గానే ఉంటాయి. అమరులైన వారి సాహసం మాకు ఎప్పటికీ ఇన్స్పిరేషన్‌గానే నిలుస్తుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాలరాజు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఉమెన్స్ పీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ కృష్ణయ్య తదితర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారు

- సమిష్టి కృషితో జూబ్లీహిల్స్ విజయం
- కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి



**అడ్డాకుల. నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలోని మాంగల్య ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో దాదాపు 25 వేల మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో నూతన ఉత్సాహం రెట్టింపైనదని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి 9 బూతులలో, అడ్డాకుల మండలంలోని కాంగ్రెస్ నాయకులు మూడు బూతులలో ప్రచారం చేశారని, ప్రతి బూతులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అధిక మెజార్టీ వచ్చిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారనడానికి ఈ ఎన్నికలే నిదర్శనమని వివరించారు. ఈ ఉప ఎన్నిక గెలుపు ఇచ్చిన ఉత్సాహంతో ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీహరి, జిల్లా కార్యదర్శి విజయమోహన్ రెడ్డి, దేవరకద్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్, నాయకులు దశరథ్ రెడ్డి, వేగనాథ్, ప్రశాంత్, రాములు, దామోదర్ రెడ్డి, బుచ్చన్న, రాములు, నరేందర్, సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళితే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళితే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా కొత్తకోట మండల కేంద్రంలోని కొత్తకోట ప్యూపిల్స్ పాఠశాలలో కిడ్స్ ఉత్సవ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గతంలో ఆ పాఠశాలలో చదివి మెడికల్ సీట్లు సాధించిన పలువురు విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళితే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తమ ఆహ్వానం మేరకు బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాలకు విచ్చేసిన కలెక్టర్కు పాఠశాల యాజమాన్యం జ్ఞాపికను అందజేశారు. పాఠశాల చైర్మన్ రాజవర్ధన్ రెడ్డి, డీఈవో అబ్దుల్ ఘని, ఎంపీడీవో వినీత్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహ “దృష్టి” కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- డయాబెటిస్ రోగులెవరూ “దృష్టి” రెటినోపతి స్క్రీనింగ్ మిస్ కావొద్దు - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** జిల్లాలో డయాబెటిస్ రోగులందరూ “దృష్టి” రెటినోపతి స్క్రీనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాలో కలెక్టర్ ప్రత్యేక చొరవతో మధుమేహ వ్యాధిగ్రస్తులకు “దృష్టి” కార్యక్రమం పేరుతో వంద రోజులపాటు నిర్వహించనున్నారు. శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ ఆసుపత్రిలో “దృష్టి” రెటినోపతి స్క్రీనింగ్ శిబిరాన్ని కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికమంది ప్రస్తుతం డయాబెటిస్ బారిన బాధపడుతున్నారని అన్నారు. డయాబెటిస్ వచ్చిన వారిలో కంటిచూపు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని, ఆ సమస్యలను జటిలం కాకుండా రెటినోపతి స్క్రీనింగ్ ద్వారా నిర్ధారణ చేసుకొని చికిత్స పొందవచ్చని తెలిపారు. ఇప్పుడు జిల్లాలోని మధుమేహంతో బాధపడుతున్న వారందరికీ ఉచితంగా రెటినోపతి స్క్రీనింగ్ చేసేందుకు శ్రీకారం చుట్టామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని పీహెచ్సి ల పరిధిలో స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని మధుమేహ వ్యాధిగ్రస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెటినోపతి స్క్రీనింగ్ కోసం ప్రత్యేకంగా పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, కంటి వైద్య నిపుణులు శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ స్క్రీనింగ్ చేసి చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ స్క్రీనింగ్ చేయించుకోవాలంటే కనీసం మూడు నుంచి నాలుగు వేల రూపాయలు వసూలు చేయడం జరుగుతుందని, ఇప్పుడు ప్రభుత్వం ప్రజల కోసం ఉచితంగా ఈ అవకాశాన్ని అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి స్క్రీనింగ్ కోసం శిబిరానికి వచ్చిన మధుమేహ యాదిగ్రస్తులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఒక డయాబెటిస్ పేషెంట్ కు రెటినోపతి స్క్రీనింగ్ చేయడాన్ని పరిశీలించి రిపోర్టు వచ్చిన అనంతరం అతనికి రిపోర్టును అందజేసి వివరాలను తెలియజేశారు.

**ఉచిత వైద్య శిబిరానికి హాజరైన కలెక్టర్**

వనపర్తి పట్టణాన్ని అత్యంత సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికుల ది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్మికులందరూ తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పురపాలక కార్యాలయ సమావేశ మందిరంలో సాయి రత్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ కార్మికులందరూ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని మధుమేహం బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇప్పటికే మధుమేహం వ్యాధి బారిన ఎవరైనా పడి ఉంటే జిల్లాలో రెటినోపతి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆ శిబిరానికి వెళ్లి స్క్రీనింగ్ చేయించుకుని కంటి సమస్యలు లేకుండా కాపాడుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతు మధుమేహ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్మికుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యధికంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు కలిగిన దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందని, ఈ వ్యాధి చాప కింద నీరు ల విస్తరిస్తుందని మధుమేహం బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, కంటి వైద్య నిపుణులు శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** భారత స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న బాలసదనంలో భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నెహ్రూ చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడే ఉన్న చిన్నారులతో కేకు కట్ చేయించి, బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. నెహ్రూకి చిన్నారులు అంటే అమితమైన ప్రేమ ఉండేదని గుర్తు చేశారు. బాలసదనంలో ఉండే విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను, చిన్నారులను వారు కోరినట్లుగా హైదరాబాద్ పర్యటనకు తీసుకువెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ బాలల దినోత్సవం సందర్భంగా బాలసదనంలోని చిన్నారులకు విద్యార్థులకు కలెక్టర్ స్వెటర్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలు మెమెంటోలు అందజేశారు. క్విజ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. బాలసదనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరించిన జిల్లా కలెక్టర్కు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, బాలల సంరక్షణ కమిటీ సభ్యులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత లేని ల్యాబ్ టెక్నీషియన్లపై చర్యలు చేపట్టాలి

- పరిమిషన్ లేని ల్యాబ్‌లు అర్హత లేని ల్యాబ్ టెక్నీషియన్ల పై అధికారుల పర్యవేక్షణ కరువు
- డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు సైదులు



**నాగర్ కర్నూల్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో లింగాల్ రోడ్డులో టీ స్టాల్ ప్రక్కన అదేవిధంగా పట్టణంలోని ప్రధాన రహదారుల్లో.. లోపల వీధుల్లో ప్రభుత్వపరంగా ఎలాంటి అనుమతి లేని ల్యాబ్.లు అర్హత లేని ల్యాబ్ టెక్నీషియన్లు ల పై జిల్లా డి ఎం హెచ్ ఓ అధికారి చర్యలు చేపట్టక పోవడంలో మతలబు ఏమిటని ప్రశ్నించారు. కాసులకు కక్కుర్తి పడి.. సంబంధిత డిప్యూటీ డిఎంహెచ్ఓ గాని జిల్లా స్థాయి ఆరోగ్యశాఖ చర్యలు తీసుకోకపోవడం ద్వారా పదవ తరగతి చదివిన వారు విచ్చలవిడిగా డయాగ్నస్టిక్ సెంటర్లు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని సర్వతా విమర్శలు అధికంగానే ఉన్నాయి. వీళ్ళ డయాగ్నస్టిక్ సెంటర్లలో వచ్చినా నివేదిక ద్వారా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తే.. ప్రజల ప్రాణాలు హరించడం ఖాయమన్నారు. డయాగ్నస్టిక్ సెంటర్లలో వీలు చేసే ఎక్సరేలో గాని వివిధ రకాల టెస్టుల్లో, ఎలాంటి సరియైన ఫలితాలు రావడం లేదని సద్విమర్శలు అధికంగానే ఉన్నాయి. దీంతోపాటు అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఆర్ఎంపీలు.. పీఎంపీలు. ఎంబీబీఎస్ మున్నాభాయ్ లా ట్రీట్మెంట్లు నిర్వహిస్తున్న సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా డయాగ్నస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధ%శీ% సైదులు అధికారులని డిమాండ్ చేశారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో అనుమతి లేకుండా అర్హత లేకుండా టెక్నీషియన్లు మరియు మూత్ర రక్త పరీక్షలు పరికరాలు ఏర్పాటు చేసుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ పరీక్షల పేరుతో వేల డబ్బులు దండుకుంటున్న ప్రైవేట్ టెక్నీషియాలపై వైద్య ఆరోగ్య శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు . ఏదైనా అనారోగ్యంతో హాస్పిటల్ కి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని ఆరోపించారు. ఒక్కప్పుడు ఏదన్నా అనారోగ్యం తో హాస్పిటల్ కి వెళ్తే గోలి టానిక్ లు ఇచ్చి పంపేవారు కానీ ఇప్పుడు ఏదైనా అనారోగ్యంతో హాస్పిటల్ కి వెళ్తే అవసరం లేకపోయినా మూత్ర రక్త కణాల పరీక్షలు తప్పనిసరి అని పేషెంట్లను వైట్ ప్లేట్లు తగ్గిపోయాయని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రభుత్వ అధికారులకు గుర్తు చేశారు. పరీక్షల పేరుతో వేల రూపాయలు దండుకుంటున్న జిల్లా వైద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు పరీక్షలు చేసే వ్యక్తులు కనీస అర్హత డి ఎం ఎల్ టి గాని మరియు ఎం ఎల్ టి ఉండాలే కానీ ప్రైవేటు యజమాన్యం తక్కువ జీతాలతో ఎవరినో ఒకరిని నియమించి టెక్నీషియన్ గా పరీక్షలు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విధంగా చేయించడం ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాట కరెక్టు కాదని వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు పర్యవేక్షణ చేసి టెక్నీషియన్లపై ల్యాబ్ లపై ముప్పేట దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని లింగాల్ రోడ్డులో ఇలాంటి అనుమతులు లేకుండా ఆర్.ఎం.పి పిఎంపీలు స్టేటత్ స్కోప్ లు వేసుకొని చికిత్సలు నిర్వహిస్తూ.. హై డోస్ యాంటీబయాటిక్స్ మందులు ఇంజక్షన్లు ఇస్తూ.. రోగుల శరీరాన్ని గుల్ల చేస్తున్నారు.. ప్రాణం మీదికి వచ్చినప్పుడు రెఫర్ పేరిట వేల రూపాయల్లో కమిషన్ తీసుకుంటున్నారని సర్వత్రవిమర్శలు పట్టణంలో అధికంగానే ఉన్నాయి. ఇలాంటి మున్నాభాయ్లపై చర్యలు చేపట్టకపోవడంలో వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారుల పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు ఉన్నాయి. ఇలాంటి మున్నాభాయ్ల ఆర్ఎంపీలపై డయాగ్నస్టిలపై చర్యలు తీసుకొని ప్రాణాలు కాపాడాలని అచ్చంపేట పట్టణ ప్రజలు ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## యాగానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగొద్దు

– ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్



దామెర, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): మహా యాగానికి తరలి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగొద్దని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా దామెర మండలం లోని ఏకశిల స్కూల్ ఎదురుగా గ్రౌండ్ లో జరుగబోయే దాంపత్య వ్రత మహా యాగము స్థలం ని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. మహా యాగ ప్రాంగణం లో ఎలాంటి సంఘటనలు జరగకుండా, యాగం కు వచ్చే భక్తులకి మరియు ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పోలీస్ సిబ్బంది తో బందోబస్త్ నిర్వహిస్తామని చెప్పారు. జాతీయ రహదారి వెంట ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా చూడాలని స్థానిక పోలీస్ సిబ్బందికి సూచించారు. ఇట్టి స్థలాన్ని పరిశీలించిన వారిలో డీసీపీ తో పాటు పరకాల ఏసీపీ సతీష్ బాబు, శాయంపేట సీఐ రంజిత్ రావు, దామెర ఎస్సై కొంక అశోక్, ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బాలలే దేశ భవిష్యత్

- బాలల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో శాంతి కపోతం ఎగురవేత
- బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపు
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





హన్మకొండ, 14 నవంబర్ (ప్రజాజ్యోతి) : నేటి బాలలే దేశ భవిష్యత్ అని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు, 14 నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్, మరియు ఎస్ఎంఎస్ఎస్ఎస్, డాన్ బాస్కో నవజీవన్ సమన్వయంతో కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బాల్యం అందమైనదని ఆ అనుభూతిని ప్రతి బాలునికి బాలికకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికిపై ఉన్నదని, బాల్యదశ నుండే సత్ ప్రవర్తన, మానవతా విలువలు పెంపొందించి సన్మార్గంలో నడిపిస్తే బాలల దేశ భవిష్యత్ కు పునాది పడుతుందని అన్నారు. బాలల హక్కులకు భంగం కలుగకుండా, లింగ వివక్షత లేకుండా చూడాల్సిన అవసరం ప్రతి వ్యక్తిపై , కుటుంబం వ్యవస్థపై ఆధారపడి ఉందని, ఆ దిశగా కృషి చేస్తే నేటి బాలలను రేపటి ఆదర్శ సమాజ నిర్మాతలుగా తీర్చి దిద్దాలని అన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ హనుమకొండ ప్రాజెక్ట్ పరిధి అంగన్వాడీ ప్రీ స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాన్ని చూసి పిల్లలను అభినందించి వారికి బహుమతులు ప్రదానోత్సవం చేసి, శాంతి కపోతం,బెలూన్లు ఎగురవేసారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ 14 నవంబర్ నుండి 20 వరకు వారోత్సవ కార్యక్రమాలు, బాలల సంరక్షణ కేంద్ర బాల బాలికలకు చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వ, సింగింగ్, డ్యాన్సింగ్ లాంటి పోటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్ సదసాని రాజేంద్ర ప్రసాద్, మాజీ చైర్పర్సన్ అనితా రెడ్డి, సిడిపివో ఎం విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సి.హెచ్ అవంతి, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు అధికారి డాక్టర్ టి మదన్ మోహన్ రావు, డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్, డెమో అశోక్ రెడ్డి,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జ్ అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ఎస్ఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్ ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, డాన్ బాస్కో నవజీవన్ అసిస్టెంట్ డైరెక్టర్ పి సంతోష్ కుమార్,జిల్లా బాలల పరిరక్షణ విభాగం మౌనిక, శ్రీనివాసులు, సునిత, చైతన్య, సుజాత, విజయ్ కుమార్,సీత, శివ ప్రసాద్,చైల్డ్ లైన్ రజిత, హరీష్, రమేష్, సఖి వన్ స్టాప్ సెంటర్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం అధికారులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ట్రైనీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## డిస్నీల్యాండ్‌లో ఘనంగా స్వయం పరిపాలన, బాలల దినోత్సవ వేడుకలు



దామెర, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : డిస్నీ ల్యాండ్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన, బాలల దినోత్సవ వేడుకలు జరిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ స్కూల్ నందు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని సుమారు 850 మంది విద్యార్థులతో జరుపుకోవడం జరిగినది. ఇందులో సుమారు 40 మంది విద్యార్థినులు ఉపాధ్యాయినిలుగా మరియు 80 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల యాజమాన్యం దయ్యాల మల్లయ్య, సదయ్య, బాలుగు లక్ష్మినివాసం,బాలుగు శోభారాణి, డి.రాకేష్ భాను, డి.దినేష్ చందర్ లు మాట్లాడుతూ విద్యార్థులే దేశానికి వెన్నెముక లాంటి వారని, రేపటి భావి భారత పౌరులని అందరూ సన్మార్గంలో నడిచి దేశ భవిష్యత్తుకు తోడ్పడాలని సూచించారు. అలాగే విద్యార్థులను గైడ్ చేసిన టీచర్లను, టీచర్స్ గా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు.

## శిలాఫలకం వేశారు రోడ్డు వేయడం మరిచారు..!



భీమదేవరపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : శిలాఫలకం వేసి రోడ్డు మరిచిన సంఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం చంటయ్యాపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పొన్నం ప్రభాకర్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత భీమదేవరపల్లి మండలంలో మొదటి శిలాఫలకం వేసి రోడ్లు వేయక శిలాఫలకానికి మాత్రమే పరిమితమైంది. సుమారుగా 50 లక్షలు వ్యయంతో మంత్రి భూమి పూజ చేసి శిలాఫలకం వేశారు. శిలాఫలకం వేసి సుమారుగా 18 నెలలు గడుస్తున్న గుత్తేదారులు, అధికారులు కానీ రోడ్డు ను పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధిలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఓఎస్‌డి గ్రామ పర్యటనలో గ్రామం నూతనంగా గ్రామపంచాయతీ ఏర్పడిందని మా గ్రామం అభివృద్ధి అవ్వాలంటే నిధులు అవసరమని ప్రణాళిక తయారుచేసి ఇవ్వడం జరిగిందని ప్రణాళికలో ఈ రోడ్డు మా గ్రామానికి ప్రధాన రహదారి అని ఓ ఎస్ డి కి విన్నవించుకున్నామని గ్రామస్తులు తెలిపారు. అయినప్పటికీ నేటి వరకు రోడ్డు పనులు చేపట్టకపోవడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇటీవల కురిసిన ముంతా తుఫాన్ తో మట్టి కాస్త కొట్టుకుపోయి కంకర రాళ్లు తేలి ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు మొర పెట్టుకుంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామానికి రోడ్డు వేసే లాగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

# బాలల దినోత్సవం, పేరెంట్స్ టీచర్స్ సమావేశం



హనుమకొండ: 14 నవంబర్ (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జులైవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం, పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం బాగున్నాయని అన్నారు. పిల్లలు బాగా చదువుతున్నారని, పాఠశాల వాతావరణం బాగుందన్నారు. పాఠశాలల్లో పిఈటి లేరని, మిగతా అన్ని సౌకర్యాలు బాగున్నాయని సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్కు తెలియజేశారు. ఈ సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థుల అటెండెన్స్ శాతం తక్కువగా ఈ కారణం చేత ఉందని ఎంఈఓ ను అడిగి తెలుసుకున్నానని పేర్కొన్నారు. ఇప్పుడు పాఠశాలలో 386 మంది విద్యార్థులు చదువుతుండగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి తక్కువమంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు హాజరుకావాలని సూచించారు. తమ పిల్లలు ఎలా చదువుతున్నారనేది తెలుసుకునేందుకు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులంతా ఇంగ్లీషులోనే మాట్లాడుతున్నారని, ఇంగ్లీష్ భాషలో మాట్లాడే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా రావాలన్నారు. పేరెంట్స్, పిల్లల మధ్య అంతరం కనిపిస్తుందని, దీంతో పిల్లలు ఒత్తిడికి లేదా చెడు అలవాట్లకు లోనవుతున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజు తమ పిల్లలతో తల్లిదండ్రులు 15 నిమిషాలు మాట్లాడాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల మధ్య ఏర్పడిన అంతరాన్ని తల్లిదండ్రులే దూరం చేయాలన్నారు. పేరెంట్స్ పాత్రను ఎవరు పూడ్చ లేరని అన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా పేరెంట్స్ బాధ్యత ఎంతో ఉందన్నారు. పిల్లలతో కనీసం 15 నిమిషాలు కేటాయించి మాట్లాడటం ద్వారా వారిలో ఉన్న ఒత్తిడి ని తీసివేయవచ్చని, చెడు అలవాట్లకులోను కాకుండా ముందుకు నడిపించవచ్చని తెలిపారు. వచ్చే పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి మళ్లీ వస్తానని, అప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు. పాఠశాలలోని ప్రీ ప్రైమరీ, ఒకటో తరగతితో పాటు తొమ్మిది, పదో తరగతులను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గురించి తెలుసా అని అడిగారు. వచ్చే నెలలో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశానికి మీ తల్లిదండ్రులను తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజెప్పాలని సూచించారు. ఇంగ్లీషులో ఎంతమంది విద్యార్థులు మాట్లాడగలరని కలెక్టర్ అడిగారు. ఇంగ్లీషులో స్వీయ నేపథ్యం గురించి చెప్పాలని కలెక్టర్ విద్యార్థులను అడిగారు. వచ్చే నెలలో పాఠశాలను మళ్లీ సందర్శిస్తానని, ఆంగ్ల భాషలో పట్టు సాధించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. పదో తరగతి ని సందర్శించిన కలెక్టర్ అక్కడ జరుగుతున్న పాఠ్యాంశాన్ని తెలుసుకొని "ఎనీ బడి కెన్ టాక్ ఎబౌట్ ఈ-వేస్ట్ " అని విద్యార్థులను అడిగారు. అమ్మాయిలు కాన్ఫిడెంట్ గా చెప్పాలని సూచించారు. పాఠశాలలోనే ఉన్న ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. వంటగదిని పరిశీలించి విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని, ఇతర ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. గుడ్ మార్నింగ్ మేడం.. హాయ్ మేడం అంటూ చిన్నారుల ఆత్మీయ పలకరింపు జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అనంతరం పాఠశాలలోని ప్రీ ప్రైమరీ, ఒకటో తరగతులను కలెక్టర్ సందర్శించారు. ముందుగా ప్రీ ప్రైమరీ తరగతి గదికి వెళ్లిన జిల్లా కలెక్టర్ కు ఉపాధ్యాయురాలు, చిన్నారులు గుడ్ మార్నింగ్ మేడం అంటూ స్వాగతం పలికారు. చిన్నారులు హాయ్ మేడం అంటూ ఆత్మీయంగా పలకరించారు. చిన్నారులకు జిల్లా కలెక్టర్ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి తరగతి గదిలోని బోర్డులో ఉన్న యానిమల్స్ బొమ్మలను చూపించి వాటి పేర్లను చెప్పగలరా అని అడిగారు. సాయి అనే విద్యార్థి బొమ్మల పేర్లను చెప్పాడు. అనంతరం ఒకటో తరగతిని సందర్శించి విద్యార్థులకు ఏ మాధ్యమంలో బోధిస్తున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఎంఈఓ నెహ్రూ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయం

– స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి దారితీసే సంకేతం

– ఆత్మకూర్ మాజీ పీఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



ఆత్మకూరు, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : తెలంగాణలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తున్నట్లు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం స్పష్టం చేస్తోందని ఆత్మకూర్ మాజీ పీఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ తెలిపారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో విలేకరులతో ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "తెలంగాణలో ఏ ఎన్నిక జరిగినా మూడు రంగుల జెండాతోనే కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరబోతుంది" అని ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిత్యం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో వచ్చిన విజయం, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచుతున్న నమ్మకానికి ప్రతీక అని రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సహా అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## కపాస్ కిసాన్ యాప్ రద్దు చేయాలి

– పత్తి కొనుగోళ్లపై సిసిఐ ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలి

– చింతకింది కుమారస్వామి




నల్లబెల్లి/ నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : కపాస్ కిసాన్ యాప్‌ను రద్దు చేసి, ఎలాంటి నిబంధనలు లేకుండానే సీసీఐ పత్తి కొనుగోలు ప్రారంభించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మామిళ్ల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడారు.అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు తేమ శాతం పేరుతో ఆంక్షలు విధించడం అన్యాయం అని విమర్శించారు. ఎకరానికి కేవలం 7 క్వింటాళ్లే స్వీకరించాలనే షరతులు రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. నష్టపోయిన పంట వివరాలు సేకరించేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మామిళ్ల మోహన్ రెడ్డి మాట్లాడుతూ పత్తి రైతులకు ఎకరానికి కనీసం రూ.15 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ జన్ను జయరాజు, బొడిగె సమ్మయ్య, గోనె సంజీవయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి పిఎస్సీలలో ఓపికతో సేవలు అందించాలని డిఎంహెచ్‌ఓ ఏ. అప్పయ్య సూచనలు





ఎల్కతుర్తి నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : హనుమకొండ జిల్లా డీఎంహెచ్వో ఏ.అప్పయ్య ఆరోగ్య సమస్యలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (పిహెచ్‌సీలు) వచ్చే ప్రజలతో ఓపికగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, అవసరమైన చికిత్స సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అవుట్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, రోజు ఎంతమంది రోగులు వస్తున్నారు, ఏ విధమైన సమస్యలతో వస్తున్నారు అనే వివరాలు వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. రేబిస్ వ్యాక్సిన్ స్టాక్ ను కూడా పరిశీలించిన డిఎంహెచ్వో, నెలసరి సగటు లెక్కలను తెలుసుకున్నారు. ప్రతి నెల 25-30 మంది కుక్క కాటు, కోతి కాటు కేసులు నమోదు అవుతున్నట్లు వైద్యాధికారి సమాచారం ఇచ్చారు. ప్రధాన రహదారికి సమీపంలో ఉండటం వల్ల వ్యాక్సిన్ కోసం ఇతర ఆరోగ్య సమస్యల కోసం వచ్చే ప్రతి ఒక్కరికి తక్షణం అవసరమైన సేవలు అందించాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. పి హెచ్ సి భవనం పైన పరిశీలించిన డాక్టర్ ఏ. అప్పయ్య కాంటింజెంట్ వర్క్‌కు ఎప్పటికప్పుడు శుభ్రతను పాటించాలని, మొక్కలు పెరగకుండా, నీరు నిలువ ఉండకుండా చూడాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. వైద్యాధికారు లతో పాటు పల్లె దావకాన వైద్యులు అందుబాటులో ఉండడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్యా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇకతాదార్ అహ్మద్ వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, డేమో వి.అశోక్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నారాయణదాసు, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఎదగాలి

– పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి



పర్వతగిరి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) : ఎంపీపీ ఎస్ పర్వతగిరి పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పిల్లలు నెహ్రూ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని చెప్పారు. నెహ్రూ అడుగుజాడలలో నడిచి ఉన్నత స్థానానికి చేరుకొని పలువురికి ఆదర్శంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిత్రలేఖనం, క్విజ్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. హాజరు శాతం ఎక్కువగా ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు మెమెంటోలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్ పర్సన్ నీరటి జ్యోతి, ఉపాధ్యాయులు లలితాదేవి, సుభాషిని, రామస్వామి, నవీన్ కుమార్, ప్రసాద్, కిషన్, ఆఫీస్ సబార్డినేట్ వంశీ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంఘాలపై ఆరోపణలు సరైంది కాదు

ఆదివాసీ సంఘాల జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ దబ్బకట్ల.సుమన్



ఏటూర్ నాగారం నవంబర్ 14 ప్రజాజ్యోతి : ఆదివాసీ సంఘాలపై ఆరోపణలు సరైంది కాదునీ ఆదివాసీ సంఘాల జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ దబ్బకట్ల.సుమన్ అన్నారు. మండల కేంద్రంలో తుడుందెబ్బ తాడ్వాయి మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశంలో ఆదివాసీ సంఘాల జేఏసీ ఛైర్మన్ దబ్బకట్ల.సుమన్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతర సమ్మక్క-సారాలమ్మ మేడారం జాతరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు మూలాలు 3వ గొట్టు నుండి 7వ గొట్టు వరకు 1000 సంవత్సరాలైన చెడిపోకుంట ఉండాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ముంద్దుకు పోతుంటే ప్రభుత్వన్నీ విమర్శించమే ప్రధాన అంశంగా పెట్టుకొని కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పనిగట్టుకొని విమర్శలు చేయడం అదికూడా ఆదివాసీ నాయకులు మేడారం గుడి అభివృద్ధి మీద విమర్శించటం చాలా బాధాకరమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ నాయకులు మేడారం ఎడారిగా మారుతుంది అని అనటం సరైనది కాదని ఆదివాసీ సంఘాల నాయకులు ఖండిస్తే ఆదివాసీ నాయకులు సంఘాలు కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయాయని ప్రభుత్వనికి కొమ్ముకాస్తున్నాయని తాడ్వాయి మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ ల ఫోరమ్ నాయకులు అనటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఆదివాసీ సంఘాలు బూర్జువా రాజకీయ పార్టీలకు ఏనాడు కూడా వంతుపాడవని ఎట్టి సందర్భంలో కూడా రాజకీయ పార్టీలకు కొమ్ముకాయవని అన్నారు. రాష్ట్రంలో ఏపార్టీ అధికారంలో ఉన్న , పార్టీలు ఏవైనకవచ్చు ఆదివాసీల అభివృద్ధికి పాల్పడితే దాన్ని స్వాగతిస్తామని మేడారం గుడి నిర్మాణం విషయంలో ఏరాజకీయ పార్టీలైన విమర్శలు చేస్తే చూస్తూ ఉరుకోబోమని గుడి నిర్మాణం మొత్తం కూడా పూజారులు ఆదివాసీ సంఘాల నిర్ణయం మేరకే ప్రభుత్వం చేస్తున్నదని దీన్ని ప్రతి ఆదివాసీ నాయకులు రాజకీయ పార్టీల నాయకులు గుర్తించుకోవలని సూచించారు. మేడారం జాతర సందర్భంగా జరుగుతున్న అభివృద్ధి విషయంలో పలు కాంట్రాక్టర్లు పనులలో జాప్యం చేసిన నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం లోపించిన ఉరుకోబోమని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రతి క్షణం పర్యవేక్షణ చేస్తామని అన్నారు. మేడారం జాతర సందర్భంగా తలనీలాలు, కొబ్బరి,బెల్లం,లిక్కర్, కోళ్లు,తైబజార్ కేవలం ఆదివాసీ సంఘాలకు మాత్రమే ఇవ్వాలని గతంలో ఈషాపుల మీద ప్రభుత్వంతో కొట్లాడి తీసుకొచ్చారని గుర్తు చేశారు. గతం నుండి ప్రభుత్వాలు మేడారం జాతర సమయంలో నిర్లక్ష్యంతో వ్యవహారిస్తూ కేవలం జాతర నిర్వహణ కోసమే అన్నట్టు ఉత్సవకమిటీలు వేసి చేతులు దులుపుకుంటున్నారని ఇప్పుడు జరగబోయే మేడారం జాతర సందర్భంగానైనా మేడారం జాతరకు ట్రస్ట్ బోర్డ్ కమిటీ వెంటనే ఆదివాసీలతో మాత్రమే వేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముద్దబోయిన. రవి,ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి. గణేష్,తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు పాయం.కోటేశ్వరరావు, ములుగు జిల్లా మహిళ జాక్ చైర్మన్ చేలా.శమంతకమణి, మాల్కం. రాధిక,తుడుందెబ్బ ములుగు నియోజకవర్గ అధ్యక్షులు కొప్పుల. జగన్నదరవు,అలుగుబెల్లి. పూర్ణ,బంగారి.శ్రీధర్,దబ్బకట్ల. దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తాం: గుడిపాటి సైదులు

**తుంగతుర్తి, నవంబర్ 14,(ప్రజా జ్యోతి):** సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తామని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలో




రైతు సేవా సహకార సంఘం కార్యాలయం ముందు సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా సంఘం జెండాను ఎగరవేసి మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోడెం శ్రీలత, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, పెండెం యాదగిరి, కాకులారాపు బిక్షం రెడ్డి, రామనర్సమ్మ, ఎలగందుల రామచంద్రు, బండగొర్ల ఈదప్ప, సీఈవో శేర్ల యాదగిరి, సిబ్బంది గౌడిచర్ల మహేష్, తుమ్మ ఉమేష్ పాల్గొన్నారు.

## దేదీప్య పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవం

### నేటి బాలలే రేపటి పౌరులు పాఠశాల డైరెక్టర్ రంగారావు

**భువనగిరి,నవంబర్ 14(ప్రజాజ్యోతి):** భువనగిరి పట్టణం లో ని స్థానిక దేదీప్య హై స్కూల్ లో జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినోత్సవం,సందర్భంగా చిన్న పిల్లలు నెహ్రూ,వివిధ రకాల, వేషధారణలు అందరినీ అలరించాయి,పాఠశాలలో వివిధ





సాంస్కృతికప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి,ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రంగారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని చక్కగా పాఠశాల లో చదువుకొని మంచి మార్కులు సాధించి తల్లి దండ్రుల మరియు పాఠశాల పేరును నిలబెట్టాలని అన్నారు.అలాగే పై స్థాయి కి వెళ్లాలంటే పాఠశాల విద్యనే కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ మరియు ప్రధానో పాధ్యాయులు శేషగిరిరావు, వైస్ ప్రిన్సిపల్ రూప,డైరెక్టర్ రమ్య,ఉపాధ్యా యులు శంకర్ వీర నాగేందర్,జ్యోతి,సునీత ఉమ,రేఖ,నందిక,రవళి సరిత రిజ్వాన,ఉ పాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తూర్పాటి అన్నమ్మకు తెలంగాణ సాహిత పురస్కారం

**ఆలేరు ,నవంబర్ 14 (ప్రజా జ్యోతి ):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కవయిత్రి తూర్పాటి అన్నమ్మ ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో ఉత్తమ కవిత రచనకు తెలంగాణ సాహిత పురస్కారాని అందుకున్నారు. శుక్రవారం ఈ



సందర్భంగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎజాస్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎంఏ తెలుగు చదువుతున్న అన్నమ్మ తెలంగాణ సాహితి పురస్కారాన్ని అందుకున్నందుకు ఆలేరు కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాంజ నేయులు, జూకంటి సంపత్, కలకుంట్ల లోకేష్, మోథీ తిరుపతి, మార్కు ,సాయినాథ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**హాలియా,నవంబర్14(ప్రజా జ్యోతి)** బాలల దినోత్సవం సందర్భంగా హాలియాలోని శ్రీ చైతన్య పాఠశాలలో



స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉ పాధ్యాయులుగా వ్యవహరించి స్వపరిపాలన నిర్వహించు కున్నారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం ఎడవల్లి సుజిత,పాఠశాల ఇంచార్జ్ ఎస్.కె..యాస్మిన్,ఏవో చాపల నరేందర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరోపణలకు అభివృద్ధి పనులతోటే బదులిస్తాం

- పదేళ్లు కాగితాలకు పరిమితమైన పట్టణ అభివృద్ధి
- తప్పులను గుర్తించి,తిరిగి గాడిలో పెడతాం
- ఏడాదిలో అభివృద్ధి తో పట్టణ రూపు రేఖలు తీర్చిదిద్దుతాం
- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
- 70 కోట్ల నిధులతో చేపట్టే పనులకు శంకుస్థాపన

**మిర్యాలగూడ, నవంబర్ 14,( ప్రజాజ్యోతి ):** గెలిచి రెండేళ్లయినా పట్టణ అభివృద్ధి చేపట్ట లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు అభివృద్ధి పనుల తోటే ధీటుగాబదిలిస్తామన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). శుక్రవారం సుమారు 70 కోట్ల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు తనకు సెంటిమెంట్ గా కలిసొచ్చినఈదులగూడెం లోని రామాలయంఎదుట సి సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పాలకులుఅభివృద్ధిని కాగితాల్లోనేచూపించారని, క్షేత్రస్థాయిలో అస్తవ్యస్తమైన పనులతో పట్టణ అభివృద్ధిని కుంటుపరిచారని అన్నారు. పట్టణంలోని పలు కాలనీలలో గత పాలకులు అసంపూర్తిగా చేసిన పనులను గుర్తించేందుకే తమకు రెండేళ్ల కాలం పట్టిం దన్నారు. వాటిని సరి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం తో అభివృద్ధి పనుల కోసం వెంటనే 70 కోట్ల నిధులను మంజూరు చేయడంజరిగిందన్నారు.మరిన్నినిధుల ంకేటాయించేందుకు సంసిద్ధత తెలిపారన్నారు. మొదటి విడతలో టి యు ఎఫ్ ఐ డి సి పథకం కింద రూ. 41 కోట్లతో సీ సీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణా లుచేపట్టనున్నట్లు తెలి పారు. అమృత్ భారత్, ఎస్ ఆర్ యూ ఐ డి తదితర పథకాల ద్వారా నిధులను సమీకరించి ఏడాది కాలం



లో పట్టణం లోని అన్ని వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, అవసరం ఉ న్నచోట స్మశాన వాటికల నిర్మాణాలు చేపట్టి మిర్యాలగూడ రూపు రేఖలను తీర్చిదిద్దుతా మన్నారు. తాను మాటల మనిషిని కాదని చేతల మనిషినని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, డి ఈ వెంకన్న, ఏఈ నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు బండి యాదగిరి రెడ్డి, రవి నాయక్,కొమ్ము శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కల్మషం లేని మనసులు చిన్నారులకే సొంతం

- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ
- ఆటపాటలతో సందడి చేసిన చిన్నారులు

**తుంగతుర్తి, నవంబర్ 14,(ప్రజా జ్యోతి):** ఎలాంటి కల్మషం లేని మనసులు చిన్నారులకే సొంతమని, మంచి




ఆలోచనలు పెంపొందించేలా బాలల చుట్టూ ఆరోగ్యకర వాతావరణం ఉ ండాలని ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ అన్నారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా




ప్రధానోపా ధ్యాయురాలు మాట్లాడుతూ...బాలల దినోత్సవం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల స్థాయి నుంచి బాలలకు మనోవికాసం కలిగేలా స్వేచ్ఛాయుతమైన అహ్లాదకరమైన పరిస్థితులు తీసుకురావాలని అన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం మనందరి బాధ్యత అని, మన దేశ సంస్కృతి సంప్రదాయాల విలువలు తెలియ చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. అప్పుడే భవిష్యత్తు పౌరులు సామాజిక బాధ్యత కలిగిన వారై దేశభక్తి పూరితంగా మనోనిభరంగా ఉ ంటారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన ఉ పన్యాస పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.అనంతరం చిన్నారులు ఆటపాటలతో నిత్యం చేసి సందడి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యాయ బృందం మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మర బోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, మాలోతు కృష్ణ, శీలోజు రమాదేవి, అబ్బగాని మంజుల, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా 5వ అదనపు న్యాయమూర్తిగా కెవి రామచంద్రరావు

**మిర్యాలగూడ, నవంబర్ 14, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ కోర్టుల సముదాయంలో నూతనంగా జిల్లా ఐదవ అధనపు న్యాయమూర్తిగా కెవి.రామచంద్రరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన న్యాయమూర్తి హైదరాబాద్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో ఖమ్మం జిల్లా కోర్టు లో పని చేస్తున్న ఎడిజె రాంచందర్ రావు



మిర్యాలగూడకు బదిలీ మీద వచ్చారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాదరంగా స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సుండి శ్రీనివాస్, కొంక వెంకన్న, పెంటారెడ్డి, మక్తాల రాములు, చెలిమెల పద్మయ్య, ఆర్.భాస్కర్ నాయుడు, కందిబండ శ్రీనివాస్, మేక కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, డి.కిరణ్ లున్నారు.

# డ్రోన్ యంత్రంతో ఉపాధి సొంతం



- ఒక ఎకరం ఐదు నిమిషాల్లో పిచికారి
- రైతుకు ఖర్చు తగ్గుతుంది
- ఎకరానికి 500 రూపాయలు

**ఆలేరు, నవంబర్ 14 ( ప్రజ జ్యోతి):** సాంకేతికంగా మనిషి చేస్తున్న ఆవిష్కరణలో ఇటీవల కాలంలో డ్రోన్ ప్రాధాన్యత అధికంగా సంతరించుకుంది. వీడియో ఫోటోలను తీయడంతోపాటు మందుల సరఫరకు పంట పొలాలకు పురుగుమందుల పిచికారి విత్తనాలు చల్లడం వరకు డ్రోన్ తో సాధ్యమవుతుంది. దీంతో అనేకమంది యువత దీని ద్వారా ఉపాధి పొందుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో 5 డ్రోన్ లు ఉన్నాయి. మూడు సంవత్సరాల నుండి వీటి వినియోగం భారీగా పెరిగింది.

**వ్యవసాయంలో వీటి వినియోగం:**

మందులు ఏకకాలంలో పిచికారీ చేస్తాయి. రసాయనాల వాడకం





ఘననియంగా తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుంది. డ్రోన్లు వాడడం వల్ల కూలీల సమస్య ఉండదు. సమయం చాలా ఆదవుతుంది. రసాయనాల ప్రభావం వల్ల కలిగే అనారోగ్యం నుంచి విముక్తి కలుగుతుంది.

**ఖర్చు ఆదా అవుతుంది:**

రోజుకు 15 నుండి 25 ఎకరాల మందుల పిచికారి స్ప్రే చేయొచ్చు. సీజన్ మంచిగా ఉంటే రోజుకు 5000 నుండి 10000 వరకు సంపాదన పొందవచ్చు. ఒక ఎకరానికి 500 రూపాయలు మాత్రమే డ్రోన్ పిచికారి చేస్తే రైతుకు ఖర్చు వస్తుంది. పంటలకు డ్రోన్ ద్వారా స్ప్రే చేయడం వల్ల రైతులకు చాలా లాభం చేకూరుతుంది. ఒక ఎకరం నాలుగు నుండి ఐదు నిమిషాలు లోపే ఎగర మొత్తం పిచికారి చేయడం జరుగుతుంది. డ్రోన్ ద్వారా పిచికారి చేయడం వల్ల ఖర్చు సమయం ఆదా అవుతుంది. డ్రోన్లు కేవలం వ్యవసాయానికి కాకుండా విహారపు శుభకార్యాల్లో వీడియో రికార్డుల కు వినియోగిస్తూ స్టూడియోలో నిర్వాహకులు ఉపది పొందుతున్నారు. పర్యాటక ప్రదేశాలు పట్టణాల్లో విహంగ శిక్షలతో పాటు అనేక చిత్రాల రూపకల్పన రీల్స్ తీసేందుకు సైతం వీటిని ఉ పయోగిస్తున్నారు.

**రెండు సంవత్సరాలు అవుతుంది డ్రోన్ తీసుకొని**
**ఆకుల స్వామి మాటూరు**

ఉపాధి కోసం గతంలో అనేక పనులు చేశాను ప్రస్తుతం వ్యవసాయ రంగం సాంకేతికంగా అభివృద్ధి చెందుతుండగా కూలీల కొరత భారీగా ఉంది ఈ నేపథ్యంలో పురుగుల మందు పిచికారి చేయడానికి రైతులు ఇబ్బందు పడుతున్నారు. దీంతో డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేయడాన్ని నిర్ణయించుకున్నాను. 6 లక్షల రూపాయలతో డ్రోన్ కొనుగోలు చేశాను.
తయారీ సంస్థ వినియోగంపై శిక్షణ సైతం అందించింది. రెండు సంవత్సరాలు అవుతుంది డ్రోన్ కొని రోజు ఖర్చు అనగా మనం బండి ఉ పయోగించే వెహికల్ కు డీజిల్ గాని పెట్రోల్ గాని అవుతుంది. మనకు సహాయకులుగా పెట్టుకుని వారికి జీతం రోజుకు రెండు నుంచి 3000 ఖర్చు అవుతుంది. డ్రోన్ వాడుతున్నప్పటి నుండి ఉపాధి మంచిగా దొరుకుతుంది.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు మరమ్మత్తులను మరిచిన అధికారులు

## – రాకపోకలకు తీవ్ర అంతరాయం – పట్టించుకోని అధికారులు





**ఇందల్వాయి, నవంబర్. 14.ప్రజా జ్యోతి న్యూస్,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రంపల్లి మీదుగా వెళ్లే రోడ్డు.ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. రోడ్లకు మరమ్మత్తులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామం నుండి చంద్రయాన్ పల్లి మీదుగా వెళ్లే రహదారి త్రియంబక్ పేట్ పెద్దవాగు వంతెన వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా భారీ మొత్తంలో పూర్తిగా రోడ్డు ధ్వంసం అయింది. ఈ రోడ్డు వెంబడి రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్డు సౌకర్యవంతంగా లేక అవశలు పడుతున్నట్టు గ్రామస్తులు పేర్కొన్నారు. వ్యవసాయ పనుల కోసం రాత్రి వేళలో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు తెలిపారు. దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేయించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. తమ గ్రామం నుండి చంద్రాయన్ పల్లి గ్రామం వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం లేక ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొనవాల్సి వస్తుందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. రోడ్డు కోతకు గురైై ప్రమాదకరంగా మారిన మరమ్మత్తులు చేపట్టకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వాహనదారులు ప్రాణాలనరాచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగించాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల పరిస్థితి దుర్భరంగా మారిన ఇప్పటివరకు మండల ప్రత్యేక అధికారులు గాని ఆర్ అండ్ బి అధికారులు గానీ కోతకు గురైన ప్రమాదకరంగా మారిన రోడ్లను సందర్శించిన దాఖలాలు లేవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల అధికారులు గాని ఆర్ అండ్ బి అధికారులు గానీ గ్రామాల్లో ప్రమాదకరంగా మారిన రోడ్లను సందర్శించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు వాహనదారులు కోరుతున్నారు.

# కమ్మర్‌పల్లిలో డయాబేటిక్ క్యాంపు




**కమ్మర్‌పల్లి నవంబర్ 14,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద డయాబెటిక్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్పల్లి ఆధ్వర్యంలో ఫ్రీ డయాబెటిక్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఇట్టి పరీక్షలను చౌటుపల్లి ప్రాథమిక కేంద్రం ల్యాబ్ టెక్నీషియన్ చిలివేరి పవన్ కుమార్ పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లుక్క గంగాధర్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజలను పట్టిపీడిస్తున్న డయాబెటిస్ వ్యాధిని అరికట్టాలంటే అందరూ మానసిక ఉల్లాసంతో ఉండాలని కోరారు అలాగే ప్రతివారు ప్రతి మూడు నెలలకు ఒకసారి షుగర్ టెస్ట్ చేసుకోవడం ద్వారా వారి యొక్క డైట్ ను కంట్రోల్ చేసే అవకాశం ఉందని చెప్పారు శారీరిక శ్రమ సంపూర్ణమైన ఆహారం తీసుకోవడం ద్వారా నియంత్రించే అవకాశం ఉ ందని తెలిపారు ఇట్టి వ్యాధి రోజున పెరుగుతున్న దృశ్య ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో లైన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్పల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు ఈరోజు 130 మందికి టెస్టుల ద్వారా నిర్ధారించి వారికి అవగాహన కల్పించడం జరిగింది మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్పల్లి కార్యక్రమంలో కార్యదర్శి రేవతి నలిమెల గంగాధర్ క్యాషియర్ తెడ్డు రమేష్ చింత ప్రదీప్ సుంకరి విజయ్ కుమార్ జగన్ రాహుల్ గణేష్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన: ఎస్ఐ అనిల్ రెడ్డీ



**కమ్మర్‌పల్లి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** కమ్మర్ పల్లి మండలంలో సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీసు విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నిజామాబాద్ పోలీసులు కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు,కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి దేవాలయం జాతీయ రహదారి పక్కన శుక్రవారం సైబర్ సురక్షిత,జాతీయ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్, వెంకటేశ్వరు. కానిస్టేబుల్ బద్రి మాట్లాడుతూ, పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడులు,సోషల్ మీడియాలో జరిగే దందాలకు లోన కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అపరిచిత లింకులు, ఒటీపీలు, కాల్స్‌పై నమ్మకం ఉంచరాదని,ఏవైనా సందేహాలు తలెత్తినప్పుడు వెంటనే మి సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# సిపి ఆదేశాల మేరకే సూచిక బోర్డులు ఏర్పాటు

## – ప్రమాదాల నివారణ హెచ్చరిక బోర్డులపైన అసత్యపు ప్రచారం మానుకోవాలి: ఎస్సై సందీప్




**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) నవంబర్. 14** ఇందల్వాయి మండల కేంద్రంలోనిలో చంద్రాయన్ పల్లి పరిధిలో గల హైవే రోడ్డుకు ట్రాఫిక్ పోలీస్ వాహనం గుర్తుతోపాటు నెమ్మదిగా వెళ్ళుము అనే సూచిక బోర్డులు నిజామాబాద్ కమిషనరేట్ ఆఫ్ పోలీస్ శ్రీ సాయి చైతన్య ఆదేశాల మేరకు రహదారి పైన వెళ్తున్న వాహనదారులకు సూచికగా రోడ్డు పక్కన సూచిక బోర్డులు పెట్టడం జరిగిందని ఎస్ఐ సందీప్ తెలిపారు. హైవే రోడ్డుపైన వెళు తున్న వాహనదారులు ఈ యొక్క సూచిక బోర్లు చూసి వాహనాలను నెమ్మదిగా వెళ్లే విధంగా సూచిక బోర్డులు పెట్టడం జరిగిందన్నారు. పెట్రోలింగ్ వాహనం అక్కడ ఉ న్నట్లుగా నెమ్మదిగా పొమ్మన్నట్లుగా సూచికలు ఏర్పాటు చేశారు. దీంతో దీంతో ప్రయాణికులను అప్రమత్తం చేయడానికి,ప్రమాదాల నివారణ కొరకు, ప్రయాణికుల యోగక్షేమల కొరకు ఈ బోర్డులు హైవే రోడ్ ప్రక్కన పెట్టడం జరిగిందన్నారు.దీనిని కొందరు యువకులు తప్పుడు ప్రచారం చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు సూచిక బోర్డు పైన తప్పుడు ఆరోపణలు చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై జి సందీప్ తెలిపారు. ప్రజల ప్రయాణాలను సురక్షితంగా కాపాడాలని భావంతోనే ఈ సూచిక బోర్డును పెట్టడం జరిగిందన్నారు. చంద్రంపల్లి గ్రామ పరిధిలో గల హైవే ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు ఎక్కువ జరుగుతుండడం వల్ల ఈ సూచిక బోర్డులు పెట్టడం జరిగిందన్నారు. కొందరు ఆకతాయి యువకులు బోర్డు ఉండడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అసత్య ప్రచారాలు చేస్తున్నారని దీనిని అసత్య ప్రచారాలు చేసే వారు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అగంతకుల మాటలు ఎవరు నమ్మవద్దని ఎస్ఐ జి సందీప్ తెలిపారు.

# ఎడపల్లి మండలంలో సహకార సంఘం వారోత్సవాల ప్రారంభం





**ఎడపల్లి నవంబర్ 14 (ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండలంలోని జానకంపేట్, ఏడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శు క్రవారం సహకార వారోత్సవాల సందర్భంగా పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మిద్దె నరేందర్, పోల మల్కరెడ్డి లు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో డీసీఓ ఆదేశాల మేరకు సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు సహకార సంఘాల ద్వారా విస్తృతంగా ప్రయోజనం పొందుతున్నారని, భవిష్యత్తులో కూడా సంఘాలకు మరింత సహకారం అందించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సహకార సంఘాలు ఎల్లప్పుడూ రైతుల కోసం సిద్ధంగా ఉ ంటాయని, ఏ విధమైన సహాయం కావాలన్నా సంఘం ముందుండి పనిచేస్తుందని వారు తెలిపారు. సంఘాల అభివృద్ధికి పాలకవర్గంతో పాటు రైతులు, గ్రామ పెద్దలు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శులు గంగారెడ్డి, రాజారాం, డైరెక్టర్లు గద్ద సాయిలు, బిల్లా సాయిలు, ఓర్సు సాయిలు, గ్రామ పెద్దలు చిలుక నారాయణ, డాక్టర్ రాజలింగం, రేకులపల్లి రవి, ఓర్సు యాదగిరి, నర్సారెడ్డి, జబ్బర్, సిబ్బంది నరసయ్య, ప్రవీణ్, ఏడపల్లి సహకార సంఘ ఉ పాధ్యక్షులు గాంధారి అనిల్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ప్రభాకర్ గౌడ్, రావిచెట్టు కింది సురేష్, శ్రీనివాస్, జగన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మాధవి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం







**ఎడపల్లి నవంబర్ 14 (ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో ఆకట్టుకుని సందడి వాతావరణాన్ని సృష్టించారు. ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం కిక్కిరిసి సందడిమయంగా మారింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి సురేష్ లు మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధి కోసం పాఠశాల తరపున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# కెనడి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

## – విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్




**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 14. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని కెనడి పాఠశాలలో శు క్రవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణంలో పిల్లలు చేసిన నృత్యాలు పలువుర్నికరించాయి. భారతదేశపు మొదటి ప్రధానమంత్రి చాచా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ డేనియల్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాలలోని విద్యార్థులకు కసంస పత్రాలను మించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని ఎంతో ఉ త్సాహంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. శు క్రవారం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిల్లల పట్ల ఆయనకు ఉన్న అపారమైన ప్రేమ, ఆప్యాయతల కారణంగా, ఆయన మరణానంతరం ఆయన పుట్టిన రోజును 'బాలల దినోత్సవం'గా జరపాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందనీ పేర్కొన్నారు. చాచా నెహ్రూగా ప్రసిద్ధి చెందిన నెహ్రూ పిల్లలను 'జాతి సంపద'గా భావించేవారనీ, "పిల్లలే దేశ భవిష్యత్తు" అని, వారి సరైన అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తరచుగా చెప్పేవారు. పిల్లల అమాయకత్వం, స్వచ్ఛత, అపరిమితమైన శక్తిని ఆయన ఎంతగానో అభిమానించే వారన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ శశిధర్ రెడ్డి



**సదాశివనగర్ నవంబర్ 14 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్, ఉత్తునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కామారెడ్డి మార్క్ఫెడ్ డి.ఎం శశిధర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని తెలిపారు. మక్కలను తేమ శాతం పరిశీలించి తూకం వేయాలని కొనుగోలు కేంద్రం సిబ్బందికి ఆయన సూచించారు. ఈ యొక్క కొనుగోలు కేంద్రాలు 10-12-2025 కటాఫ్ డేట్ వరకు కొనుగోలు చేయబడుతుందని అన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లు కాట్మండి ప్రభాకర్ రావు, కమలాకర్ రావు, మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి, సీఈవోలు నయీముద్దీన్, విగ్నేష్ సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం సందర్భంగా

# శిశు పాలన కార్యక్రమం ఘనంగా



**రాజంపేట, నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా "స్వయం పాలన దినోత్సవం"ను బుధవారం ఘనంగా నిర్వహించారు. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, బాధ్యతాయుతమైన వ్యవహారానికి ప్రోత్సాహం కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల వర్గాలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రోజుకు ఉ పాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా %-% చరణ్ గౌడ్,ఉపాధ్యాయులుగా %-% ఓమేశ్వర్ గౌడ్, రణధీర్, రాజ్‌కుమార్, త్రినయ్, శ్రీకర్, సురేఖ, మిస్ బా, రసజ్ఞ, రవీనా, రిషితా తదితరులు విధులు నిర్వహించారు. తరువాత విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించగా, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండరినాథ్ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. క ప్రభాకర్, సుస్మిత, స్వప్న, నవ్య, సమీర, రేణుక, సుమలత, సౌజన్య, మానస వంటి ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాల సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

### . ఎమ్మెల్యే రమణారెడ్డి



**రాజంపేట నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని పొందుర్తి గ్రామంలో మాల సంఘ భవన నిర్మాణానికి శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే కె.వి. రమణారెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాల సంఘ సభ్యులు, స్థానిక బిజెపి నాయకులు, మండల అధ్యక్షుడు రెడ్డి, కిషన్ మోర్చా అధ్యక్షుడు దేవి రెడ్డి గంగారెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి, గ్రామ నాయకులు సంపత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, అధ్యక్షుడు రమేష్, రాజిరెడ్డి, బూత్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఉమాశంకర్, నరసింహులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చలి తీవ్రత ఆరోగ్యం జాగ్రత్త

## – గంగారం తండాలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన





**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) నవంబర్. 14** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామంలో శుక్రవారం అంగన్వాడి టీచర్, శారద, ఆశ వర్కర్ జ్యోతి లు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ చలి తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో ఆరోగ్యం జాగ్రత్త అంటూ పలు సూచనలు చేశారు. చలి తీవ్రత గత రెండు మూడు రోజులుగా ఎక్కువ ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవసరముంటే గాని బయటకు వెళ్ళవద్దని సూచించారు.ఎవరికైనా జలుబు, దగ్గు,దమ్ము,ఉ న్నట్లయితే ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.ప్రతిరోజు ఉ దయం సాయంత్రం గోరువెచ్చటి నీరు తీసుకోవడం వల్ల దగ్గు దమ్ము జలుబు వంటి వాటిని నిర్మించవచ్చని సూచించారు అనంతరం ప్రజలకు, పారాసెటమాల్, డైక్లోపెనిక్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇతర గోళీలు అందజేశారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉ ంచుకోవాలన్నారు. చలికాలంలోనే దోమలు ఎక్కువగా ఉంటాయని దీనివల్ల మలేరియా ఫైలేరియా డెంగ్యూ వంటి జ్వరాలు రావడం జరుగుతుందని సూచించారు. ఇండ్లలో కొందరు కుళాయిలలో నీటిని ఎప్పటికప్పుడు నిలువ లేకుండా శుభ్రపరుస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద,ఆశ వర్కర్ పాశం జ్యోతిలు ఉన్నారు.



## విధులను ఫీల్డ్ పేరుతో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

– జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్ధిపేట రూరల్ , నవంబర్ 14, (ప్రజాజ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధులను ఫీల్డ్ పేరుతో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి హెచ్చరించారు. శుక్రవారం నారాయణరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నికలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించిన ఆమె, మెడికల్ ఆఫీసర్ బాపురెడ్డి డ్రై డేకు వెళ్లారని, ఇతర సిబ్బంది ఫీల్డ్ డ్యూటీకి వెళ్లినట్లు రికార్డులో ఉన్న నేపథ్యంలో, ఈ విషయాన్ని పూర్తిగా ఆరా తీయాలని తహసిల్దార్‌కు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన చికిత్స అందేందుకు పీహెచ్‌సీపై తరచుగా పర్యవేక్షణ కొనసాగించాలని తహసిల్దార్‌ను ఆదేశించారు. గుర్రాలగొంది గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. కూర రుచి, నాణ్యతను మెరుగుపరచాలని సూచిస్తూ, విద్యార్థుల హాజరుకు అనుగుణంగా సరిపడా ఆహారం సిద్ధం చేయాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. అనంతరం జక్కాపూర్ గ్రామంలోని ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమశాతాన్ని స్వయంగా తనిఖీ చేసిన ఆమె, తేమ సరైన స్థాయిలో వచ్చిన వెంటనే గన్నీల్లో నింపి లారీలలో లోడ్ చేయాలని సిబ్బందికి ఆదేశించారు. రోజుకు రెండు లారీల చొప్పున రామంచ గ్రామంలోని హనుమాన్ మిల్‌కు ధాన్యం పంపుతున్నామని సెంటర్ సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు అందించడంతో పాటు, కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం జరగకుండా చూడాలని ఆదేశించారు.

## ఉన్నత లక్ష్యాలను సాధించాలి: పోలీస్ కమిషనర్ విజయకుమార్







**సిద్ధిపేట , నవంబర్ 14,(ప్రజాజ్యోతి):** చిన్నారులందరు ఇష్టంతో కష్టపడి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పోలీస్ కమిషనర్ విజయకుమార్ సూచించారు. సిద్ధిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ ఎస్. ఎం. విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిన్నారులంటే అపారమైన ప్రేమ కలిగి ఉన్నందునే బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పిల్లలు పౌష్టికాహారం తీసుకుని ప్రతిరోజూ వ్యాయామం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. చిన్నారుల్లో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచాలని అధికారులకు సూచించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, ఎక్కడైనా నేరం జరిగినా వెంటనే 100కు కాల్ చేయాలని తెలిపారు. చైల్డ్‌కేర్ సెంటర్‌లో ఉన్నామనే భావనతో వెనుకబడి పోతామనుకోవద్దని , ప్రభుత్వం, వివిధ సంస్థలు మీకు తోడుగా ఉన్నాయన్న నమ్మకం కలిగి ఉన్నత లక్ష్యాలను చేరుకోండని చిన్నారులను ప్రోత్సహించారు. పుస్తకాలు, పేపర్లు చదవడం అలవాటు చేసుకోవాలని, తెలుగు, ఇంగ్లీష్, హిందీతో పాటు పరిసరాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి చిన్నారి జీవితంలో ఒక లక్ష్యం ఉండి దానిని సాధించడానికి ప్రతిరోజూ కృషి చేస్తే తప్పకుండా విజయాన్ని అందుకుంటారన్నారు. కేవలం సబ్జెక్టు జ్ఞానం కాకుండా సాధారణ జ్ఞానం కూడా అవసరమని, అదీ భవిష్యత్తులో పోటీల్లో ఉపయోగపడుతుందని చెప్పారు. జిల్లా అదనపు కలెక్టర్అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ మంచి ఆహారం , సరైన నిద్ర, సమయపాలన, లక్ష్యసాధన కోసం క్రమశిక్షణ, అత్యంత అవసరమని వివరించారు. అనంతరం బాలికల సంరక్షణ, రక్షణకు సంబంధించిన పలు పోస్టర్లను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో డిడబ్ల్యుఓ శారదా, డిఆర్‌ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఎంఅండ్‌ఎచ్‌ఓ ధనరాజ్, డిపిఓ వినోద్‌కుమార్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాలపై నోటీసులు జారీ

పట్టణంలో కమిషనర్ ఆకస్మిక పర్యటన





**సిద్ధిపేట , నవంబర్ 14, (ప్రజాజ్యోతి) :** పట్టణంలోని వాసవి కాలనీలోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, చీదు అధికంగా పెరగడంతో కీటకాలు, పాములు ఇళ్ల వద్దకు వచ్చే ప్రమాదం ఉన్నట్లు కాలనీ వాసులు తెలియజేయడంతో వెంటనే స్పందించిన కమిషనర్ అశ్రిత్ కుమార్ సంబంధిత స్థల యజమానులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలో కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆకస్మిక పర్యటించారు. నెహ్రూ పార్క్ ఎదురుగా ఉన్న సీసీ రోడ్డు దెబ్బతిన్న కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు తెలియజేయగా, త్వరలోనే మరమ్మతులు చేపడతామని కమిషనర్ చెప్పారు. హమాలి సంఘం వద్ద ఉన్న చేతి పంపు ప్రాంతంలో పిచ్చిమొక్కలు, చెత్త తొలగించి బ్లీచింగ్ వేయాలని సిబ్బందికి ఆదేశించారు. శరబేశ్వరాలయం వద్ద జరుగుతున్న శౌచాలయ నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. వైశ్యభవన్ ఎదురుగా పరిశుభ్రత పనులను పర్యవేక్షిస్తూ, పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో చెత్త వేయడం గమనించిన కమిషనర్, తప్పిదం చేసిన వారిని గుర్తించి తిరిగి ఇటువంటి చర్యలు జరగకుండా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కరీంనగర్ రోడ్డులోని మురికికాలువపై కల్వర్ట్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, సీఐ ప్రవీణ్ కుమార్‌లతో సమావేశమై పట్టణంలో అక్రమాల తొలగింపుపై చర్చించి ప్రధాన రోడ్లలో ఆక్రమణలు తొలగించడం, గడువు ముగిసిన ఫ్లెక్సీలను తొలగించడం, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణ నిర్మూలనలో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కొత్తపల్లి వేణుగోపాల్, ముత్యాల బుచ్చిరెడ్డి, టీపీవో ప్రవీణ్, టీపీబీఓ భరత్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో ముందు పుట్టి అధికారుల నిర్లక్ష్యంతో వెనకకు నెట్టబడి

– తమ హక్కును కోల్పోతున్న నిరుపేద మహిళలకు జాగో తెలంగాణ పూర్తి అండ

– న్యాస్థానాలను సైతం తప్పుదోవ పట్టిస్తున్న జహీరాబాద్ రెవెన్యూ అధికారులు

– జాగో తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రాములు నేత



**జహీరాబాద్, నవంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో గత ప్రభుత్వ హాయంలో సొంత ఇల్లు లేని నిరుపేదల కోసం అప్పటి ప్రభుత్వం సుమారు 972డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి జహీరాబాద్ పట్టణంలో నివసిస్తున్న ఇల్లు లేని నిరుపేద ప్రజలకు ఇవ్వడానికి జహీరాబాద్ తాసిల్దారు ద్వారా పత్రికా ప్రకటన ఇస్తూ జహీరాబాద్ పట్టణంలో సొంత ఇల్లు లేకుండా నివసిస్తున్న నిరుపేదలు ప్రభుత్వం మంజూరు చేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి దరఖాస్తు చేసుకోవాలి అని పత్రికా ప్రకటన ద్వారా ప్రజలతో కోరినారు. ఇందుకు జహీరాబాద్ పట్టణ ప్రజలందరూ సుమారు 8000కు పైబడి జహీరాబాద్ నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో నుండి దాదాపు 2400 మందిని జహీరాబాద్ తాసిల్దార్ కార్యాలయం వారు అర్హులుగా గుర్తించినారు. అయితే ప్రభుత్వం మంజూరు చేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇంటి గురించి పుట్టుకతో జహీరాబాద్ లో జీవిస్తున్న ఒక నిరుపేదరాలు ఆమె పేరు రంగాలక్ష్మి భర్త అంబదాస్ అను వ్యక్తి జహీరాబాద్ పట్టణం లోని శాంతినగర్ లో ఓటు హక్కు కలిగి శాంతినగర్ లో రేషన్ కార్డు కలిగి గత 40 సంవత్సరాల నుండి జహీరాబాద్ పట్టణంలో సొంత ఇల్లు లేకుండా తన ఇద్దరు పిల్లలు భర్త నలుగురు కలిసి జీవిస్తున్నారు. అయితే వీరు జహీరాబాద్ తాసిల్ ఆఫీసులో జహీరాబాద్ పట్టణవాసుల తో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇంటి గురించి దరఖాస్తు చేసినారు. ఈమె దరఖాస్తుకు ఆధార్ కార్డు రేషన్ కార్డ్ ఓటు హక్కు నెంబరు ఫోన్ నెంబరు జోడించి దరఖాస్తు ఇవ్వగా దరఖాస్తు స్వీకరించిన రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తమ రిజిస్టర్లో ఈమె దరఖాస్తు నెంబర్ 270గా నమోదు చేసుకొని రసీదు కూడా ఇవ్వడం జరిగింది. కానీ తాసిల్దార్ కార్యాలయం వారు ఈమె దరఖాస్తుపై ఎలాంటి విచారణ చేపట్టక పోగా నిర్లక్ష్యంగా వ్యవహరించినారు ఇందుకోసం ఈమె అనేక సార్లు తహసిల్దార్ కార్యాలయంకు వెళ్లి అడగగా సరైన సమాధానాలు చెప్పకుండా అధికారులు దాటవేస్తూ వచ్చినారు తీరా చూస్తే ఇండ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్న లబ్ధిదారులందరికీ తాసిల్దార్ కార్యాలయం వారు విచారణ చేపట్టి దరఖాస్తుదారులు అందరిలోనుండి 2400 మందిని అర్హులుగా గుర్తించినారు. ఈ జాబితాలో ఈమె పేరు లేనందున తిరిగి మరలా వెళ్లి తాసిల్దార్ కి కోరినారు. అప్పుడు కూడా సరైన సమాధానం చెప్పలేదు తీరా చూస్తే 2400లో నుండి డ్రా పద్ధతిన 972 పూర్తిస్థాయి లబ్ధిదారులుగా గుర్తించినారు. ఈ రకంగా తహసిల్దార్ కార్యాలయం వారు వ్యవహరించడంతో ఈమె దరఖాస్తుపై నిర్లక్ష్యంగా వ్యవహరించి లబ్ధిదారుగా గుర్తించక పోవడంతో తీవ్ర అన్యాయానికి గురై జహీరాబాద్ న్యాయ స్థానాన్ని సందర్శించగా న్యాయస్థానం వారు తాసిల్దార్ కి ఆర్డీవో కి నోటీసులు ఇవ్వగా మేమంతా సక్రమంగానే ప్రభుత్వ సూచనల ప్రకారం అందరి ముందు డ్రా తీసి లబ్ధిదారులుగా గుర్తించామని న్యాయస్థానానికి తప్పు దోవ పట్టిస్తూ వ్రాతపూర్వకంగా వివరించి నారు. కానీ డ్రా అనేది నిరుపేదకు నిరుపేదకు మధ్యలో ఉండాలి కానీ వీరు తీసిన డ్రాలో ఇతర నియోజకవర్గాల వారు ఇతర జిల్లాల వారు ఇతర రాష్ట్రాల వారు వ్యవసాయ భూములు కలవారు ఇంటి స్థలాలు ఇండ్లు కలవారు ఉండడం చాలా బాధాకరం శోచ నీయం వాస్తవానికి జహీరాబాద్ తాసిల్దార్ కార్యాలయం వారు లబ్ధిదారుల గుర్తింపులో 90 డిగ్రీస్ సర్వే నిర్వహించడం జరుగుతుంది అని చెప్పి సక్రమంగా సర్వే నిర్వహించకుండా తమ ఇష్టం వచ్చినట్టు సర్వేలు చేసి జహీరాబాద్ నివాసితులతో పాటు ఇతర రాష్ట్రాల వాళ్లకు కనీసం డబుల్ బెడ్ రూమ్ ఇంటి గురించి దరఖాస్తు కూడా ఇవ్వని వారికి తెలంగాణ రాష్ట్రంలోని ఇతర నియోజక వర్గాల వారికి కనీసం జహీరాబాద్ లో ఓటు హక్కు కానీ రేషన్ కార్డు కానీ లేనివారికి ఇతర రాష్ట్రాలలో ఉన్నవారికి గుర్తించినారు. ఇలా వీరు గుర్తించిన వాళ్లే 2400 మంది లబ్ధి దారులు వీళ్లల్లో చాలామందికి వ్యవసాయ భూములు స్థిర నివాసాలు ఇంటి స్థలాలు కూడా ఉన్నాయి. ఈ లబ్ధిదారుల నుండి గతంలో ఒక లబ్ధిదారుకు వ్యవసాయ భూములు గల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి రాగా వారికి మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇంటిని కూడా తొలగించినారు. ఒకవైపు ప్రభుత్వం నిరుపేదల కోసం నిర్మాణం చేసిన ఇండ్లను ప్రభుత్వ ఆశయాలను లక్ష్యాన్ని తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా వ్యవహరించి ఇండ్ల కేటాయింపులు జరిపి నారు. వీరి వ్యవహారంతో నిజమైన నిరు పేదలు ప్రభుత్వ పథకాలు అందుకోలేక పేదరికంలో మగ్గుతూ అనేక రకాల ఆర్థిక బాధలు అవస్థలు పడుతూ జీవనం వెళ్ళదీస్తున్నారు. ఒకవేళ న్యాయస్థానానికి తెలిపిన రకంగా అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ జరిపితే ఇంకా 30 ఇండ్లు ఎందుకు మిగిలిపోయి ఉన్నాయి. వీరందరికీ కూడా డ్రా పద్ధతిన ఇప్పటికే ఇండ్లు కేటా యించినారు అయినప్పటికీని కొంత మంది ఆచూకీ దొరకడం లేదని కలెక్టర్ కి పెట్టిన లేఖలో తెలిపినారు. మరి ఆచూకీ లేని వారికి ఎలా లబ్ధిదారులుగా గుర్తించినారు. వారికి ఇప్పటికే పట్టా సర్టిఫికెట్లు ఎలా ఇచ్చినారు. కొంతమంది అనార్హులుగా గా ఉన్నారని చెప్పి జిల్లా కలెక్టర్ కి నివేదికలు పంపినారు. నిజానికి కొంతమంది ఆచూకీ కాన రాకపోతే వారి దరఖాస్తులు ఏ రకంగా స్వీకరించినారు. వారి దరఖాస్తులపై ఏ రకంగా పరిశీలన జరిపినారు. ఈ విషయాలన్నీ చూస్తుంటే ఇదంతా బోకస్ పరిశీలన అని చెప్పి అర్థమవు తుంది నిజంగానే దరఖాస్తు దారులను పరిశీలన జరిగితే ఇప్పటి వరకు వారి అడ్రస్ ఎందుకు తెలియదు. వాస్తవానికి తాసిల్దార్ కార్యాలయం వారు నిర్లక్ష్యంగా వ్యవహరించి నిజమైన నిరుపేదలను గుర్తించడంలో పూర్తిగా విఫలమైనారు. ఈ విషయాలను జిల్లా కలెక్టర్ కి తెలుపగా ఎలాంటి స్పందన లేదు ఇకనైనా ఈ నిజమైన నిరుపేదలాలికి ఇల్లు మంజూరు చేసి ఆదుకో వాలని పత్రికా ముఖంగా జిల్లా అధికారులకు నాయకులకు కోరడం జరుగుతుంది. లేని పక్షంలో పూర్తి స్థాయి సూక్ష్మ విచారణ కొరకు ఈ నిరుపేద రాలు పక్షాన ఉన్నత న్యాయ స్థానంలో న్యాయం కోసం జాగో తెలంగాణ నాయకుల సహకారంతో న్యాయం జరిగేంత వరకు చట్టపరంగా న్యాయం కోసం పోరాడుతాం కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ మాదినం శివప్రసాద్ ప్యార్ల దశరథ్ అరవింద్ బాలు సన్నీ బి.బాలు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో సామూహిక సహస్రనామ కుంకుమార్చన



**సిద్ధిపేట అర్బన్ , నవంబర్ 14, (ప్రజాజ్యోతి):** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ పూజా కార్యక్రమంలో సుమారు 150 మంది మహిళా భక్తులు పాల్గొన్నారు. భక్తులకు అవసరమైన పూజా సామగ్రిని దేవాలయం తరఫున సమకూర్చగా, కుంకుమార్చన అనంతరం పాల్గొన్న వారందరికీ అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నిర్వహణలో నీలకంఠ సమాజ అధ్యక్షులు గుండ్ల యోగేశ్వర్, గౌరవ సలహాదారులు లోక లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి అబ్బతిని సురేష్, కోశాధికారి కాల్వ శ్రీకాంత్, కాల్వ శంకర్, ప్రచార కార్యదర్శి కడవేర్గు రాజు, నారాయణ, అప్పయ్య గారి సుధాకర్ తదితరులు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై భజన పూజల్లో పాల్గొన్నారు.

## సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి

సిద్ధిపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు వీరబత్తిని సత్యనారాయణ



**సిద్ధిపేట అర్బన్, నవంబర్ 14(ప్రజాజ్యోతి):-** మానవ సేవే మాధవ సేవ అని సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని సిద్ధిపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు విరబత్తిని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సిద్ధిపేట అర్బన్ మండలం కిష్ట సాగర్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని, ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి వుండి, ఇతరులకు సహాయం చేయడం ద్వారా జీవితం సంతృప్తి చెందడం జరుగుతుందని అన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, టీచర్ దీపిక, పంచాయతీ సెక్రటరీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆలోచనల్లో ముందుకు నడవాలి

– బిస్మాట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి







**సిద్ధిపేట, నవంబర్ 14,(ప్రజాజ్యోతి):** చిన్నప్పటి నుంచే మహనీయుల జీవితం, విలువలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి సూచించారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజ మార్గదర్శకులుగా ఎదిగే లక్ష్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిన్నారి విద్యార్థులు సృజనాత్మకంగా వేసిన వేషధారణలు ఆకట్టుకుని, ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించాయి. చిన్నారుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు హోరాహోరీగా సాగి అందరినీ ఆకర్షించాయి. వేషధారణ మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మల్లారెడ్డి అభినందించి బహుమతులు అందజేశారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**సిద్ధిపేట రూరల్,నవంబర్ 14, (ప్రజాజ్యోతి) :** స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా చదువుతో పాటు బాధ్యతా భావం, నాయకత్వ లక్షణాలు, సమన్వయ నైపుణ్యాలు విద్యార్థుల్లో పెంపొందుతాయని బ్రిలియంట్ గ్రామర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ అన్నారు. శుక్రవారం చిల్డ్రన్ డే సందర్భంగా బ్రిలియంట్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు

– టపాసులు కాల్చి మిఠాయిలు పంచిన నాయకులు

– రేవంత్ రెడ్డి చేసిన అభివృదద్ధికి కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రజలు తీర్పు



**జహీరాబాద్, నవంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 25 వేల మెజారిటీ తో గెలుపొందడం పట్ల శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణం ఐ.బి. గెస్ట్ హౌస్ సమీపం లోని ప్రధాన రహదారి పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఇది రేవంతన్న పాలనకు జూబ్లీ హిల్స్ ప్రజలు ఇచ్చిన సరైన తీర్పు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం. నర్సింహులు, మండలఅధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, మహ్మద్ జాఫర్, మాజీ జెడ్పీటీసీ నరేష్, మాజీ యం.పి.పి. గుండారెడ్డి, మాజీ వైస్ యం.పి.పి రాములు, మైనార్టీ అధ్యక్షుడు జమిలాలోద్దిన్, మాజీ సోసైటి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అక్బర్, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని, మాజీ కౌన్సిలర్లు ఇనాయత్, యునూస్, మోతిరాం నాయక్, నాగేష్, కాశీనాథ్ ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు చిన్న,మాజీ యం.పి.టిసిలు,మాజీ సర్పంచ్ లు శాంత్ కుమార్, నర్సింహారెడ్డి, జగన్మోహన్, రాజు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఖసుభాష్ రెడ్డి,ఇమామ్ పటేల్, దిలీప్, ఇస్మాయిల్,మల్లికార్జున్, దత్తు,జహీర్ అరబ్బీ, జమిల్, యూత్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి,రాజు నాయక్, మల్లికార్జున్, వినోద్ రాథోడ్, రాజు యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కన్నపేట జెడ్పీహెచ్ఎస్‌లో స్వీయ పాలన దినోత్సవం

**రామాయంపేట (ప్రజాజ్యోతి) నవంబర్ 14:** రామాయంపేట్ మండలంలోని అక్కన్నపేట జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం, నవంబర్ 14న పిల్లల దినోత్సవం సందర్భంగా స్వీయ పాలన దినోత్సవం (సెల్ఫ్ – గవర్నమెంట్ డే) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు పాఠశాల నిర్వహణ విధానాలను అర్థం చేసుకోవడంతో పాటు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు కె. పద్మజ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల పరిపాలనా బాధ్యతలను స్వీకరించి నిబద్ధతతో నిర్వర్తించారు. స్వీయ పాలన దినోత్సవంలో యూ. నవ్య ప్రధానోపాధ్యాయురాలు,ఎం. నరేందర్ %–% డీఈఓ, సాయి హర్షిత్ %–% జెడ్పీసీఈఓ,బీ. అజయ్ %–% ఎంఇఓ,అభిషేక్ %–% డెప్యూటీ ఈఓ, గా విధులు నిర్వహించారు. విద్యార్థుల సక్రమ భాగస్వామ్యం, చురుకైన నిర్వహణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పిల్లలలో బాధ్యత, నాయకత్వం, బృందపాటు వంటి విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు.



## నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన అయాజ్ అహ్మద్ ఖాన్



**శేరిలింగంపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక భారీ మెజారిటీతో (24,729 ఓట్ల మెజారిటీతో) విజయం సాధించిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ నవీన్ యాదవ్ కు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయాజ్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులకు లోనై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి గణనియంగా పెరుగుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికే ఓటు వేశారని ఆయన తెలిపారు.

## అభివృద్ధి పథంలో పరిగి నియోజకవర్గం...

- 20 కోట్ల రూపాయలతో పరిగి మున్సిపల్ అభివృద్ధికి నిధులు
- 25 కోట్ల రూపాయలు ఇప్పటికే టెండర్ దశలో ఉన్నాయి
- 140 ఎకరాల్లో నిర్మిస్తున్న జాఫర్ పల్లి వద్ద అర్బన్ పార్కు, టూరిజం గా లక్నాపూర్
- రంగాపూర్ నుండి రేడియల్ రోడ్డు ఓఆర్ఆర్ కి అనుసంధానం చేస్తూ హైబ్రిడ్ గోల్డ్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం
- ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

**పరిగి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణం దగ్గర గల ప్రాంతాలు హెచ్.యం.డి.ఏ పరిధిలో కి వచ్చాయని, కావున మరిన్ని నిధులు మంజూరు అవుతాయని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ 20 కోట్ల రూపాయలతో పరిగి మున్సిపల్ అభివృద్ధికి నిధులు అలాగే 25 కోట్ల రూపాయలు ఇప్పటికే టెండర్ దశలో ఉన్నాయని, అదేవిధంగా పరిగి పట్టణంలో ఒక అధునాతన మైన పార్కు నిర్మిస్తున్నామని తెలిపారు. 140 ఎకరాల్లో జాఫర్ పల్లి వద్ద అర్బన్ పార్కు నిర్మిస్తున్నామని, లక్నాపూర్ లో టూరిజం ఏర్పాటు కోసం 5 కోట్ల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, ఇప్పటికే 2 కోట్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు. హెచ్.యం.డి.ఏ ఆధ్వర్యంలో మరిన్ని ప్రతిపాదనలు చేస్తున్నాం అని అన్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో 30 లక్షలతో ఓపెన్ జిమ్ కొరకు ఈ నెల 5 న ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం జరిగిందని, 16 కోట్ల రూపాయలతో త్రాగునీటి కొరకు వాటర్ ట్యాంకులు, పైప్ లైన్ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. రంగాపూర్ నుండి రేడియల్ రోడ్డు ఓఆర్ఆర్ కి అనుసంధానం చేస్తూ హైబ్రిడ్ గోల్డ్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం పరిగి ప్రాంతం నుండి పోతుందని, అదేవిధంగా ఇంకో రేడియల్ రోడ్డు లగచర్ల వరకు



ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే టిఆర్ఆర్ మిర్జగూడ ఆర్టీసి బస్సు ప్రమాదం బాధాకరం అన్నారు. చేవెళ్ల–మీర్జాపూర్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేసిందని, క్షతగాత్రులకు అన్ని విధాలుగా వైద్య చికిత్స అందజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని అన్నారు. అదేవిధంగా, ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా రహదారి పనులను వేగవంతం చేసి, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే టిఆర్ఆర్ తెలిపారు.

## ఎంఆర్ఈఎం కళాశాలలో అంతర్ జిల్లా వాలీబాల్ టోర్నీ ప్రారంభం

- క్రీడలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తోడ్పడతాయి






**మేడ్చల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ వచ్చిన 12సంవత్సరాల నుండి గత ప్రభుత్వాలు క్రీడా రంగానికి కేటాయించన బడ్జెట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడారంగానికి దాదాపు 800 కోట్ల బడ్జెట్‌ను ఇచ్చారని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ పట్టణంలోని మల్ల రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ కళాశాలలో ప్రారంభమైనటువంటి అంతర్ జిల్లా ఎనిమిదవ సిరీస్ మహిళలు, పురుషులు 2025–26 వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని జిల్లాలలో క్రీడా మైదానాలను కేటాయించిన బడ్జెట్ తో పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో ఒకటి నుండి రెండు ఎకరాల స్థలంలో క్రీడ మైదానాలను ఏర్పాటు చేస్తామని. దీని ద్వారా యువకులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా క్రీడలపై దృష్టి పెట్టి మంచి మార్గంలో వెళ్లే అవకాశాలు ఉంటాయని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక, శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఉపయోగపడతాయని సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వేముల మల్లారెడ్డి, వైస్ చైర్మన్ వేముల కృష్ణారెడ్డి,

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- 120 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు - తాండూరు ఎమ్మెల్యే బీఎంర్

**తాండూరు నవంబర్ 14 ప్రజాజ్యోతి :** అభివృద్ధి సంక్షేమ పథకాలే దేంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. శుక్రవారం రోజు తాండూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూర్ మండలం, తాండూరు పట్టణానికి చెందిన 120 మంది లబ్ధిదారులకు మంచూరైన రూ. 1కోటి 20లక్షల13వేల 920 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశామని చెప్పారు. అదేవిదంగా తాండూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అరులైన ప్రతి ఒక్కరికి చేరే విదంగా కృషి చేస్తానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాలెడ్డి, తాహసిల్దార్ తార సింగ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల సామర్థ్య భవన శిక్షణా శిభిరం



**బోయినపల్లి బాపూజీనగర్‌ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల శిక్షణను ప్రారంభిస్తున్నగిరిజన సంక్షేమ శాఖ అధికారులు**

**బోయినపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సామర్థ్య భవన ప్రత్యేక శిక్షణ శిబిరాలు శుక్రవారం బోయినపల్లి బాపూజీ నగర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆర్. కోటాజి పర్యవేక్షణలో ప్రారంభమైనవి. ఈ శిక్షణ శిభిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐ టిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ వి సర్వేశ్వర్ రెడ్డి, హైదరాబాద్ జిల్ల అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ చందనా సర్పే, అతిధులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ శిభిరంలో రాష్ట్రానికిచెందిన ఇరవై రెండు జిల్లాలకు చెందిన ఆరువందల యాభై ఆరు మంది ఉపాధ్యాయులు అంశాలవారీగా పాల్గునంటున్నారు. ఈ శిక్షణ శిభిరం లో తెలుగు హిందీ , ఇంగ్లీష్, వ్యాయమ విద్య తోపాటు పలు అంశాలపైనా డిఆర్పి (డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్) ఎమ్మార్పిఎస్ (మండల్ రిసోర్స్ పర్సన్స్) ఇరవై రోజుల పటు శిక్షణ ఇవ్వనున్నారు అని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వి సర్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల సామర్థ్య భవన శిక్షణా శిబిరం అనేది గిరిజన పాఠశాలల్లో పనిచేసే సిబ్బంది నైపుణ్యా లను మెరుగుపరచడానికి మరియు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ఉద్దేశించిన శిక్షణా కార్యక్రమం అని తెలిపారు ఈ శిబిరంలో పాఠశాలల్లో పరిశుభ్రత, పోషకాహారం, మరియు ఇతర మౌలిక



సదుపాయాలపై దృష్టి సారించవచ్చు అని ఇవి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడతాయి అని అన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించవచ్చుఅని ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది యొక్క నైపుణ్యాలను మెరుగుపరచడం కోసం ఈ శిక్షణ శిభిరాన్ని నిరవహిస్తునట్లు అయన వెల్లడించారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బానోతు లాలూనాయక్, ప్రధానోపాధ్యాయురాలు ఎం. అముక్త మాల్యద ఫిసికల్ డైరెక్టర్ జ్యోతి .టిడబ్ల్యూ వాటర్ స్పోర్ట్స్ అకాడమీ, హెచ్.డబ్ల్యూ.ఓ. నీలిమ తదితరులు పాల్గున్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా వేడుకలు అంగరంగ వైభవంగా విద్యార్థులచే నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని బాలలు ఉపాధ్యాయులుగా వేషధారణలో విద్యార్థులకు చదువును భోదించిన విధాన్ని స్వయంగా పాఠశాల గదులలో కూర్చుని వీక్షించారు. అనంతరం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్నారు. అనంతరం పాపిరెడ్డి నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మదర్ సేవ సమితి ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని



భారత స్వాతంత్ర ఉద్యమ నాయకుడు, భారతదేశానికి తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మదర్ సేవా సమితి 20వ వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులకు ఆట వస్తువులను పంపిణి చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం నవంబర్ 14న మనం బాలల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. నవంబర్ 14న భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం, పిల్లలపై ఆయనకు ఉన్న అపారమైన ప్రేమతో ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా ప్రకటించారని పేర్కొన్నారు. నెహ్రూ పిల్లలే దేశ భవిష్యత్తు అన్నారు. అందుకే మనం బాగా చదవాలి, మంచి లక్ష్యాలు పెట్టుకోవాలి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవ సమితి ఛైర్మెన్ కొండల్ రెడ్డి, జెడ్ పిహెచ్ఎస్ శేరిలింగంపల్లి ప్రధానో పాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పాపిరెడ్డి నగర్ ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, వీరేశం, శ్రీనివాసలు సుమలత, విమల కుమారి మరియు స్థానిక నాయకులు ప్రభాకర్ రెడ్డి, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, కే.రమేష్, కుమార్, ప్రవీణ్, దామోదర్, నర్సింహా, రాజు, మల్కయ్య, నర్సింహా, నాందేవ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ కు పిల్లలంటే ఎంతో ఇష్టం : జంపన ప్రతాప్

**చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేసిన జంపన ప్రతాప్**

**బోయినపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా న్యూ బోయినపల్లి పరిధిలోని బాపూజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్ అంగన్వాడి పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో కలిసి చిల్డ్రన్స్ డేను ఆనందంగా జరుపుకున్నారు. అంగన్వాడి పాఠశాలలో కేక్ కట్ చేసి, చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు అందజేశారు. తరువాత బాపూజీనగర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, అలాగే పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జంపన ప్రతాప్ బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతాప్ పిల్లలను నెహ్రూ గులాబీ పువ్వులతో పోల్చేవారు. అందుకే ఆయన





ఎల్లప్పుడూ గులాబీ పువ్వు ధరించేవారు. చిన్నారులు దేశ భవిష్యత్తు అని అన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ స్వప్న, సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడి టీచర్ హేమలత, బస్తీ అధ్యక్షుడు అశోక్, స్థానికులు రామారావు, హరికృష్ణ, బాపూజీనగర్ పాఠశాల హెచ్ఎం ఆశీర్వాదం, పద్మావతి, సరిత, శోభారాణి, ఆర్తి, అనిత, హరనాథ్ రావు, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు వరప్రసాద్, శ్రీకాంత్, ముకేశ్ యాదవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూర్‌లో ఘనంగా బాలల దినోత్సవం

- స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఒక్క రోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులు





**పరిగి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత రాణి, పాఠశాల అభివృద్ధి కమిటీ కన్వీనర్ వెంకటేష్ గౌడ్ తెలియజేశారు. శుక్రవారం పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతన బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం అనగా ఈ ఒక్కరోజు మండల విద్యాధికారిగా కుమారి చందన, ప్రధానోపాధ్యాయురాలుగా జోషిత, ఉపాధ్యాయులుగా మనస్విని, తేజస్విని, సుప్రియ, చరణ్, రాఘవేంద్ర, వారి వారి పాత్రల్లో లీనమై ముద్దు ముద్దు మాటలతో చక్కని ప్రతిభా కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య, ఎన్ నర్సింలు, రాజు, కవిత, యువ నాయకుడు శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి బాల్ కిషన్ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**యాలాల్ నవంబర్ 14 ప్రజాజ్యోతి :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యాలల మండల పరిధిలోని దేవనూర్, యాలాల, సంగం కుర్దు గ్రామాల్లో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ...రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తాము పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం క్వింటాల్కు 2389 రూపాయల చొప్పున మద్దతు ధర ప్రకటించడం జరిగిందని అన్నారు, అదేవిధంగా సన్న వడ్లకు అదనంగా 500 బోనస్ చొప్పున చెల్లించడం జరుగుతుందని. రైతులు ఎవరిని కూడా ఆశ్రయించకుండా, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించుకోవాలని చెప్పారు,. ఈ కార్యక్రమంలో తాండూర్మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి పిఎసిసి చైర్మన్ సురేందర్ రెడ్డి యాలాల్ మండలఅధ్యక్షుడు నర్సిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, తాసిల్దార్ వెంకటస్వామి, ఆర్ఐలు వేణు చరణ్, కాంగ్రెస్ నాయకులు సంగం హనుమంతు ముదిరాజ్ బీసీ అధ్యక్షుడు, అమృతయ, అక్బర్ బాబా, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా బాలల దినోత్సవం





**బషీరాబాద్ నవంబర్ 14 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలంలో పలు పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీఎస్ కొర్విచేడ్ విలేజ్ పాఠశాల యందు బాలల దినోత్సవం సందర్భంగా "స్వయం పరిపాలన దినోత్సవం" జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎంతో ఆనందోత్సాహాలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే తల్లిదండ్రుల సమావేశం పిటిఎం కూడా నిర్వహించడం జరిగింది. ఈ తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారు కూడా వారి పిల్లలు తరగతి గది లో బోధన చేస్తుంటే చూసి ఎంతో ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి ఏఏపీసి చైర్మన్ నస్రిన్ బేగం, ఉపాధ్యాయులు జగదీష్, అనిల్ కుమార్, సుభాష్ వివో రేణుక విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో బ్రిలియంట్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్, రాజుకులకర్ణ, టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ మీది తండా పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

- విద్యార్థులకు తల్లిదండ్రుల సహకారం ఉంటే అన్ని రంగాల్లో రాణిస్తారు
- పాఠశాల ప్రధానోపాధ్యాయు డు మనోహర్




**తాండూరు, నవంబర్ 14 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం రాంపూర్ మీది తాండ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజు విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యా యుడు మనోహర్ సమక్షంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని దివంగత నేత పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని చిన్న పిల్లలపై ఉన్న ప్రేమ అనురాగాలతో ఆయన పుట్టిన రోజు బాలల దినోత్సవంగా జరుపుకునేందుకు సూచించారని చెప్పారు. అదేవిదంగా పిల్లలు బాల్యం దశలో ఉన్నప్పుడు ఆనందకరమైన బాల్యాన్ని గడిపేందుకు పాఠశాలలు ఎంతో దోహదపడతాయాన్ని సూచించారు.

అలాగే తల్లిదండ్రులు కూడ విద్యా ర్థుల పట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండే విధంగా నడుచు కోవాలని గుర్తు చేశారు. తల్లి దండ్రులు ఎప్పుడు పిల్లల అవసరాలు తెలుసుకునే విధంగా స్నేహపూరి తంగా మాట్లాడేందుకు సమయం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

- విద్యార్థులకుస్కూల్ బ్యాగ్ నోట్ బుక్స్ అందజేసిన
- జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి

**బషీరాబాద్ నవంబర్ 14 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో స్టేషన్ వెనకాల సిపిఎస్ పాఠశాల టాకితాండ పాఠశాలలో శుక్రవారం రోజు ఘనంగా బాలల దినోత్సవం, పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో సిపిఎస్ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, టాకి తాండ విద్యార్థులకు నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్ రెండు పాఠశాల విద్యార్థులకు వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో జానకి మాట్లాడుతూ భారతదేశంలో బాలల దినోత్సవం జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14 జరుపుకుంటామని అన్నారు. విద్యార్థుల పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమ గుర్తుగా బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం. పిల్లలే దేశానికి నిజమైన బలం భవిష్యత్తు అని నెహ్రు భావించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, టీచర్స్, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

- కోరుట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల కృషిని ప్రశంసించిన జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం

కోరుట్ల,నవంబర్ 14 ప్రజాజ్యోతి
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించింది. ముఖ్యంగా 68, 69, 70 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇన్‌చార్జ్ నర్సింగరావు నేతృత్వంలో గణనీయంగా మెజార్టీ రావడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ విజయం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో అపార సంతోషం నెలకొంది. కోరుట్ల నాయకులు, కార్యకర్తలు నెలల పాటు చేసిన కఠోర శ్రమకు ఇది గౌరవప్రద మైన ఫలితం. నర్సింగరావు కి 68, 69, 70 డివిజన్లలో పెట్టిన కృషి ఫలితంగా అధిక మెజార్టీ వచ్చింది అని తెలిపారు.కోరుట్ల కార్యకర్త లకు,నాయకులకు ప్రత్యేకంగా అభినందనలకు తెలుపుతూ విజయం అనేది ఒక్క ప్రాంతానికే కాదు మొత్తం జిల్లాకు కాంగ్రెస్ పార్టీపై ప్రజల నమ్మకం పెరిగిందనే సంకేతం అని అన్నారు.



# కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిప్యూటీ సెక్రటరీ తనిఖీ

కోరుట్ల,నవంబర్ 14 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను ఇంటర్మీడియట్ డిప్యూటీ సెక్రటరీ సుందర్ రాఘవ ఆకస్మికంగా సందర్శించారు. బోర్డు సెక్రటరీ ఆదేశాల మేరకు జరుగుతున్న మరమ్మత్తు పనులు, కళాశాల



రికార్డులు, విద్యార్థుల హాజరు మరియు విద్యా ప్రమాణాలను ఆయన సమీక్షించారు. విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షలకు సమగ్రమైన సిద్ధతతో హాజరయ్యేలా చూడాలని, ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. కళాశాల వాతావరణం అభివృద్ధి, మరమ్మత్తుల నాణ్యత, తరగతి గదుల సదుపాయాలను కూడా ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌస్ ఉర్ రహమాన్, ఎన్ఎస్ఎస్ పిఓ గంగాప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్, నటరాజన్, హమీద్, శ్రీనివాస్, సంజీవ్, మొయిజ్ ఉద్దీన్, ప్రశాంత్, రాజు, వంశీ, రమేష్, రహమత్ అలీ, ఫాతిమా, మోహిద్, జయదేవ, సంధ్య, స్వరూప, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఆపదలో అండగా నిలిచిన వాల్గొండ యువకులు

మల్లాపూర్ నవంబర్ 14,ప్రజాజ్యోతి:
గల్ఫ్‌లో ఇటీవల మృతి చెందిన రమేష్ కుటుంబానికి వాల్గొండ గ్రామానికి చెందిన యువకులు ఇస్లావత్ నరేష్, ఎండీ రఫీ అండగా



నిలిచారు. రమేష్ పని చేసిన కంపెనీ యజమానులతో సంప్రదించి రూ.74,100 సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.మరణం తర్వాత కుటుంబం నిలబడే మార్గం తెలియక ఆందోళనలో ఉన్న సమయంలో వీరిచ్చిన సహాయం కొంత భరోసాని చ్చిందని కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. ఆపదలో ముందుకొచ్చి చేయూతనిచ్చిన నరేష్, రఫీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# కేరళ హై స్కూల్ లో అట్టహాసంగా బాలల దినోత్సవ వేడుకలు

కోరుట్ల నవంబర్ 14 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణంలోని కేరళ హైస్కూల్ లో బాలల దినోత్సవాన్ని పురస్క రించుకుని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం ఏ బారి, ప్రిన్సిపాల్ సెలెన్ బారి ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం పలు సాంస్కృతిక, సృజనాత్మక పోటీలను




నిర్వహించారు.చిత్రలేఖనం, పోస్టర్ మేకింగ్, కథలు చెప్పడం, పాటలు, నృత్యం తదితర విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ బారి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎం.ఏ బారి మాట్లాడుతూ, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకోవడం వెనుక ఉన్న గొప్పదనాన్ని పిల్లలకు తెలియజేయాలి. పిల్లలే రాబోయే తరానికి భావి భారత నిర్మాతలు అని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ హాది, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- కోరుట్లలో 123 నూతన సీసీ కెమెరాల ప్రారంభం
- నేరాల నియంత్రణలో మరో ముందడుగు
- ప్రజా భద్రతకు సీసీ కెమెరాలే కవచం
- ప్రతి వీధి,ప్రతి మూలకు సీసీ కెమెరాలు తప్పనిసరి
- ప్రజల సహకారంతో భద్రతా వ్యవస్థ అభివృద్ధి సాధ్యం

కోరుట్ల నవంబర్ 14 ప్రజాజ్యోతి
ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ప్రతి పట్టణం, ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన 123 నూతన సీసీ కెమెరాలను ఈరోజు ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా గా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణకు, నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని ప్రతి వీధి, ప్రతి మూలలా కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోంది అన్నారు. సీసీ కెమెరాలు లేకపోయి ఉంటే కేసులు ఛేదించడం లో ఆలస్యం జరిగేది, కానీ ఇప్పుడు వాటి సహాయంతో విచారణ చాలా వేగంగా జరుగుతుంది అని అన్నారు.ఇప్పటికే జగిత్యాల ,మెట్ పల్లి, ధర్మపురి,ఈరోజు కోరుట్ల లో పెద్ద మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సీసీ కెమెరాల ఏర్పాటు వలన






దొంగతనాలు, చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టులు చేయగలిగిన అనేక ఉదాహర ణలు ఉన్నాయని అన్నారు. కెమెరాలు పోలీసుల మూడో నేత్రం. ఏ సమయంలోనైనా, ఏ చోటైనా నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పనిచేస్తాయి అని, ఇవి ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంది అని పేర్కొన్నారు.ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని సూచించారు. ప్రత్యేకంగా ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, బిజీ సెంటర్లు, మార్కెట్ ఏరియాల్లో కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరం అని తెలిపారు.కొత్తగా కోరుట్ల లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక డాక్టర్లు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ఇతర సంస్థల ప్రతినిధులను ఎస్పీ అభినందించారు. ఈ వ్యవస్థ ప్రజల సహకారం లేకుండా చేయడం చాలా కష్టం అని, మీరు చూపిన చొరవ అభినం దనీయం. ఇదే స్ఫూర్తితో కోరుట్ల పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు,కోరుట్ల సి.ఐ సురేష్ బాబు, ఎస్.ఐ లు చిరంజీవి, రామచంద్రం, స్థానిక డాక్టర్లు, విద్యావేత్తలు,ప్రజాప్రతినిధులు,వ్యాపార వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనకు కఠోరంగా శ్రమించాలి..

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 14( ప్రజాజ్యోతి) విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు నిత్యం కఠోరంగా శ్రమించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బాల బాలికలు నిత్యం చదువుపైనే ధ్యాస పెట్టాలనీ, అనవసర విషయాలను పట్టించుకోవ ద్దనీ సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటో రియంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం బాలల దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఇంట్రెస్ట్ చూపాలని బాధ్యతయుతంగా క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. లక్ష్యాన్ని సాధించేవరకు పట్టుదలతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ చిన్నారులు ఎంజాయ్ చేస్తూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని మమ్ము చేయకుండా మంచి పేరు తీసుకురావాలని కోరారు. అత్యుత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు.
ఈ వేడుకల్లో బాలభవన్ బాలసాధనం కేజీబీవీ సంక్షేమ ట్రస్ట్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు



ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కలెక్టర్, పోలీస్ కమిషనర్, జడ్జ్, టీచరు, రైతు, డాక్టరు, అడ్వకేట్ వృత్తి నిర్వహించి ప్రజలకు వారు ఏ విధంగా సేవలందిస్తారో అవగాహన కల్పించారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే జిల్లా సంక్షేమ అధికారి సబిత సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి జెసిబిఓ కృపారాణి డి సి పి ఓ పర్వీన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ సిడిపివోలు పలువురు అధికారులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా.

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 14( ప్రజాజ్యోతి) జూబ్లీహిల్స్ బై పోల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేడు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు మిన్నంటినాయి.
మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం వద్ద డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకు న్నారు,
ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద జూబ్లీహిల్స్ బై ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 25 వేల భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా నగర కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం పట్ల డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ వ్యాపారులకు ప్రయాణికులకు మిఠాయిలు పంచుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేసిన విజ్ఞప్తి పట్ల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు స్పందించి రెండున్నరలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ



పక్షాన బరిలో నిలిచిన నవీన్ యాదవ్ 25 వేల భారీ మెజారిటీతో గెలిపించి, బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు సరైన గుణపాఠం చెప్పారని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజల తీర్పుతో రాష్ట్రంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానాల్లో విజయ బావుటా ఎగురవేస్తామని అన్నారు.ఈ కార్యక్రమాల్లో డీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, నాయకులు కంకణాల అనిల్ కుమార్, అహ్మద్ అలీ, లింగంపల్లి బాబు, రాముడి రాజి రెడ్డి, రాజ్ కుమార్, వెన్నం రజిత రెడ్డి, శరణ్య గౌడ్ ,ఇమ్రాన్, మునిగంటి అనిల్, అబ్దుల్ రెహమాన్, పెద్దిగారి తిరుపతి, దేవేందర్ పటేల్, వాసు, అజీమ్, ముల్కల కవిత, నదీమ్, బొబ్బిలి విక్టర్, సలీముద్దీన్, మేకల నర్సయ్య, గందె కల్పన, గోపాల్ రెడ్డి, కొలగాని అనీల్, శంకర్, హరీశ్, మనోజ్, ఫహద్, తదితరులు పాల్గొన్నారు

# అల్ఫోర్స్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)
స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ సేవలు చాలా గొప్పవని కొనియాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగాని వాళులర్పించారు. విద్యార్థులు వినోదాత్మక కార్యక్రమాలలో పట్టు సాధించాలని,వినోదాత్మకంగా చదువు పట్ల శ్రద్ధ పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.పిల్లల మాట – బంగారు బాట, పిల్లలు దేవుళ్ళు – చల్లని వారు నృత్యాలు ఆకర్షింపచే శాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్లో గ్రంథాలయంను ప్రారంభించిన డీఈవో

మల్లాపూర్ నవంబర్ 14, ప్రజాజ్యోతి:
మల్లాపూర్ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయం,ఆరోగ్య గది, అలంకార గదిని శుక్రవారం జిల్లా విద్యాధికారి రాము నాయక్, మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలోని పుస్తకాలు చదివి





తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాలలో అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటే ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో 550 మార్కులు కూడా సాధించగలరని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భూమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

చొప్పదండి, నవంబర్ 14( ప్రజాజ్యోతి)
ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. సిబ్బందిని ఆదేశించారు.
శుక్రవారం చొప్పదండిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.



ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్ పరిశీలించి రోగుల వివరాలు తెలుసుకున్నారు. డెలివరీ రూమ్, వార్డులు, మందులు ఇచ్చే గది పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడున్న పేషంట్లను వైద్య సేవలు ఎలా అందుతున్నాయి.. అవసరమైన మందులు సిబ్బంది అందిస్తున్నారా అని తెలుసుకున్నారు.
సౌకర్యాలు సద్వినియోగం చేసుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని మెడికల్ ఆఫీసర్ శ్రీకీర్తనకు సూచించారు. చికిత్స, పరీక్షల కోసం ఆస్పత్రికి వచ్చేవారి ఆధార్, ఫోన్ నెంబర్ తీసుకోవాలన్నారు.
ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద వైద్య పరీక్షలు చేసుకునే వారి సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం ఆరోగ్య మహిళ కింద 76 మంది పరీక్షలు చేసుకున్నట్లు కలెక్టర్ కు సిబ్బంది వివరించారు. రికార్డులను సరిగా మెయింటెన్ చేస్తూ.. ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు.
కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఎంపీడీవో వేణుగోపాల్ రావు, తహసీల్దార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

# అవగాహనతోనే వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ

అదనపు కలెక్టర్ గద్దం నగేష్

ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్

సిరిసిల్ల మానేరు తీరంలో అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ – 14 (ప్రజా జ్యోతి )
అవగాహనతోనే వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ పొందవచ్చని అదనపు కలెక్టర్ గద్దం నగేష్ పేర్కొన్నారు.కమ్యూనిటీ అవేర్ నెస్ లో భాగంగా భారత ప్రభుత్వం, హోమ్ శాఖ ఆదేశాల మేరకు ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ ఆద్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని మానేరు తీరంలో మాక్ డ్రిల్ నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విహారయాత్ర లకు వెళ్లే పర్యాటకులు, సరదాగా నదీ తీరాల్లో విహరించే వారు, ఈత రాని వారు నీళ్ళల్లో మునిగి పోయినప్పుడు డ్రిల్ చూపించిన విధంగా చేస్తే ప్రాణాలు ఎలా కాపాడుకో వచ్చో వివరించారు. వరదలు సంభవించినప్పుడు, ఆకస్మాతుగా నీరు పట్టణాలు, గ్రామాల్లోకి వచ్చినప్పుడు అందుబాటులో ఉన్న ఖాళీ బాటిల్స్, క్యాన్స్, థెర్మాకోల్ షీట్స్, ప్లాస్టిక్ బిందెలు ఎండిన కొబ్బరి బొండాలు మొదల



గునవి ఉపయోగించి నీటిలో తెలియాడే పద్దతులు తెలియజేశారు. నీటిలో మునిగి పోతున్న వ్యక్తి ని ఎలా లాక్కు రావాలి అని వివిధ పద్దతులలో చూపించారు. బయటకు తీసుకు వచ్చిన వ్యక్తికి సీ పీ ఆర్, కృత్రిమ శ్వాస ఎలా కల్పించాలి, నీరు ఎలా బయటికి రప్పించాలో ప్రాక్టికల్ గా చూపించారు.అనంతరం అదనపు కలెక్టర్ గద్దం నగేష్ మాట్లాడారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఆపద సమయంలో ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. అవగాహన పొందిన వారు తమ కుటుంబ సభ్యులు, సమీప ప్రజలకు వివరించాలని పిలుపుఇచ్చారు. చాలా చక్కగా మాక్ డ్రిల్ చేసిన ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ గౌతం, జిల్లా అగ్ని మాపకశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీఏఓ అఫ్జల్ బేగం, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, అధికారులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### రెవెన్యూ సదస్సుల భూ సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక రెవెన్యూ భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను హెచ్చరించారు.రెవిన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, భూ భారతి దరఖాస్తులు, పెండింగ్ సాదా బైనామా , రెవెన్యూ సదస్సు దరఖాస్తులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు.గతంలో పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు చేసినప్పటికీ కొన్ని మండలాల్లో ఆశించిన పురోగతి లేదని అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వరకు సెలవుల్లో కూడా అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు చేపట్టను న్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.ఆన్ లైన్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన వెంటనే ప్రారంభించాలని, డెస్క్ పరిశీలన ద్వారా అనర్హుల దరఖాస్తులను తిరస్కరించి ఆర్డిఓకు ఫార్వార్డ్ చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులకు జి.పి.ఓ., ఆర్.ఐ, సర్వేయర్ ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సాదా బైనామా దరఖాస్తులలో అమ్మకం




దారుల రికార్డ్ సరిగ్గా లేకపోతే తిరస్కరించాలని,ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువు ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో భూముల పట్టా కోసం సాదా బైనామా దరఖాస్తులు వస్తే నేరుగా తిరస్కరించవచ్చని, వీటిని డెస్క్ పరిశీలన ద్వారా గుర్తించాలని, ఈ ప్రక్రియ ప్రతి మండలంలో ఆదివారం నాటికి పూర్తి చేయాలని అన్నారు.ప్రతి భూ సమస్య దరఖాస్తు సంబంధించి తిరస్కరిస్తే కారణాలు స్పష్టంగా తెలియజేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మండలాలను ఆకస్మికంగా తనిఖీ చేసే సమయంలో తిరస్కరించిన దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేయడం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన సాదా బైనామా దరఖాస్తులు, అసైన్మెంట్ దరఖాస్తులు పక్కన పెట్టి మిగిలిన 16 వేల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో 2 నుంచి 3 బయోమెట్రిక్ డివైజ్ లు పెట్టుకొని త్వరగా




పెండింగ్ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలని అన్నారు.అనంతరం మండలాల వారీగా సాదా బైనామా, రెవెన్యూ సదస్సులు దరఖాస్తుల స్క్రూటినీ సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు.ఈ వీడియో సమావేశంలో కల్లూరు నుండి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వివిధ మండలాల నుండి తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏఓ. కె. శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.†

# అంగన్వాడి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు

## ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి

కల్లూరు నవంబర్14(ప్రజా జ్యోతి )
చిన్నారులకు బాలల హక్కులపై అవగాహన తప్పనిసరిగా కల్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. కల్లూరు 10,12 అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు సావిత్రి, రాజకుమారి ఆధ్వర్యంలో ఘనంగా



బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చిన్నారులకు క్రమశిక్షణ కలిగిన విద్య బోధన, బాలల హక్కుల గురించి తెలియజేయాలన్నారు. చాచా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి, గులాబీ పువ్వులతో అలంకరించి, చిన్నారులతో కలసి ఆడుకోవడం,చదువునేర్చుకోవడం మా హక్కు అని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, పరిసరాల,వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం మా బాధ్యత అంటూ స్లోగన్లు తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం బాలాజీ, ఉపాధ్యాయులు రామానుజ చార్యులు ఆయాలు మౌనిక,రేణుక తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

## పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 14, ప్రజా జ్యోతి
ఈ నెల 14 నుండి 20 తేదీ వరకు జరిగే సహకార వారోత్సవాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాల్వంచ సహకార సంఘం అధ్యక్షులు, రాష్ట్ర



మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు, ప్రతి సంవత్సరం జరిగే సహకార వారోత్సవాల్లో భాగంగా మొదటిరోజు శుక్రవారం సొసైటీ కార్యాలయం ఎదుట కొత్వాల సహకార జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా ప్రతి రోజు ఒక అంశంపై రైతులకు వివరించనున్నారని అన్నారు. దేశంలో సహకార వ్యవస్థ ఎంతో పటిష్ఠంగా ఉందన్నారు. రైతులు సహకార వారోత్సవాల్లో పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బుడగం రామమోహన్ రావు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, యర్రంశెట్టి మధుసూదన్ రావు, సి ఈ ఓ ప్రసాదరావు, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ గా తోటమల్ల

భద్రాచలం టౌన్, నవంబర్ 14(ప్రజాజ్యోతి )
భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ కవి, కవిరత్న సురేష్ బాబు తోటమల్ల ను శ్రీశ్రీ కళావేదిక తెలంగాణా రాష్ట్ర కో ఆర్డినేటర్ గా నియమిస్తూ శుక్రవారం శ్రీ శ్రీ



కళావేదిక అంతర్జాతీయ సీఈఓ డా .కత్తిమండ ప్రతాప్ , జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం లు నియా మకపు ఉత్తర్వులు విడుదల చేశారు .ఐఎస్ ఓ గుర్తింపు కలిగిన తొలి సాహితీ సంస్థ ,36 ప్రపంచ రికార్డులు సృష్టించి ప్రపంచం లోనే అతి పెద్ద సాహితీ సంస్థ కు రాష్ట్ర కో ఆర్డినేటర్ గా సురేష్ బాబు నియామకం పట్ల పట్టణ ప్రముఖులు, మేధావులు, రచయితలు, కవులు హర్షాతి రేఖాలు వ్యక్తం చేశారు.చర్ల మండలం లోని తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తేగడలో పిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సురేష్ బాబు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ,బెస్టు యం ఎల్ ఓ ,బెస్టు డి పి ఆర్,బెస్టు యం హెచ్ ఓ అవార్డులతో పాటు కవిత్వంలో పలు జాతీయ ,అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు .మోటివేషనల్ స్పీకరు గా ఎందరో యువకుల జీవితాలలో వెలుగులు నింపారు . నటుడిగా పలు సందేశాత్మక షార్ట్ ఫిల్మ్స్ , సినిమాలలో మంచి పేరు సంపాదించారు. ఇటీవల అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా భాధ్యతలు చేపట్టారు .శ్రీ శ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సురేష్ బాబు ఎంపికపట్ల పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు ధనికొండ శ్రీనివాసరావు కె .వి రమణ ,బి .కృష్ణ లు హర్షం తెలిపారు.

# ఎ హెచ్ ఎస్ లో ఘనంగా బాలల దినోత్సవం

## -నేటి బాలలే రేపటి పౌరులు

### - ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ టి. నరేందర్, గుగులోత్ మోహన్

భద్రాచలం టౌన్, నవంబర్ 14 ( ప్రజా జ్యోతి )
భద్రాచలం పట్టణం లోని కెసిఆర్ కాలనీలో ఎ హెచ్ ఎస్ స్కూల్ నందు బాలల దినోత్సవం,భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు టి నరేందర్ వార్డెన్ గుగులోత్ మోహన్ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని దేశం సస్యశ్యామలంగా మెలగాలి అంటే దేశంలోని ప్రతి పౌరుడు విద్యావంతుడు అవ్వడం వల్లనే అది సాధ్యమవుతుందని, రాబోవు తరాల్లో ప్రతి ఒక్కరు విద్య పట్ల అత్యధిక ప్రత్యేక దృష్టి సారించి విద్యాబుద్ధులు నేర్చుకొని దేశానికి గర్వకారంగా నిలవాలని విద్యార్థులకు తెలియజేశారు. చిన్నతనం నుండే దేశం పట్ల ప్రేమతో సమాజం పట్ల బాధ్యతతో ఎలా మెలగాలో విద్యాలయాల్లోనే నేర్చుకుంటూ వారిని కాబట్టి ఇక్కడున్నటువంటి ఉపాధ్యాయులు విద్య కాకుండా క్రమశిక్షణతో కూడినటువంటి సామాజిక విషయాలను కూడా విద్యార్థులకు తెలియజేయాలని కోరుకున్నారు. అనంతరం ఆటల పాల్గొన విద్యార్థుల అందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,



# వరంగల్ లో స్మైల్ డీజీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## పిడిఎస్యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల దగ్గర స్మైల్ డీజీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మ దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక పి.డి.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ పై భౌతిక దాడి చేసి,దూషించిన స్మైలీ డి.జీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మ చర్యను ఖండిస్తూ శుక్రవారం పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలోవి ఆధ్వర్యంలో ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల దగ్గర దిష్టిబొమ్మ దాహనం చేయడం జరిగింది నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ.పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గుర్రం అజయ్ మర్రి మహేష్ లపై అనగా 12.11.2025 అనగా బుధవారం ఉదయం 11 గంటల సమయంలో కుమ్మరపల్లి పరిధిలో డిసెంబర్ 10, 11, 12 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో జరగబోయే పి.డి.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల ప్రచార నిమిత్తం స్మైలీ డి.జీ స్కూలుకు వెళ్ళిన పిడిఎస్యు విద్యార్థి నాయకులపై పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ వర్మ అసభ్యకర పదజాలంతో దుర్భాషలాడుతూ దురుసుగా మాట్లాడుతూ ఎవడ్రా మీరు ఎందుకు వచ్చారు వెళ్ళండి లంజా కొడుకులారా అంటూనే ఎస్సీ, ఎస్టీ కులాల సంఘాల నాకొడుకులు వస్తున్నారు అంటూ వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతూ విద్యార్థి నాయకులపై భౌతిక దాడికి దిగాడు స్కూల్లో ఉన్న వినప రాడ్డుతో దాడి చేసి మర్రి మహేష్ ని అత్యంత తీవ్రంగా గాయపరిచాడు. దాడిని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నాం కులం పేరుతో దూషించి దాడి చేసిన స్మైలీ డీజీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. స్మైలీ పాఠశాలకు ఒక బ్రాంచ్ కి మాత్రమే పరిమిషన్ ఉంటే రెండు బ్రాంచీలు ఓపెన్ చేసి అక్రమంగా దందాలకు పాల్పడు తున్నారు. నిజాయితీగా విద్యార్థుల హక్కుల కోసం 50 సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు కనీసం నియమ,నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తల్లిదండ్రుల వద్ద నుండి లక్షల రూపాయలను ఫీజులను వసూలు చేస్తున్న ప్రభుత్వ విద్యాధికారులు జిల్లా కలెక్టర్ ఎంఈఓ,డీఈవో,ఉన్నత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండా వారు ఇచ్చే కాసులకు అలవాటు పడి ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారు.తక్షణమే జిల్లాలో ఉన్న పర్మిషన్ లేని పాఠశాల




లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆ యాజమాన్యపై క్రిమినల్ కేసు నమోదు చేసి,విద్యార్థి సంఘం నాయకులపై అక్రమంగా పెట్టన తప్పుడు కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు స్కూలుపై చర్యలు తీసుకుని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు ఖమ్మం డివిజన్ అధ్యక్షులు గాంధీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ అజయ్ వెంకటేష్ రాకేష్ భాను చందు వేణు పాల్గొన్నారు.

# ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రధాన జంక్షన్ ల వద్ద రోడ్లపై గో స్లో వైట్ పేయింట్

### ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా



కలెక్టర్, ఖమ్మం నగర పరిధిలో ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న 20 బ్లాక్ స్పాట్స్ లు గుర్తించి, అక్కడ స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై లైన్ మార్కింగ్ ఉండేలా చూడాలని, లైన్ మార్కింగ్ వినియోగం వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.నగరంలో ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై గో స్లో వైట్ పేయింట్ వేయాలని అన్నారు. ఐరాడ్ (ఇంటిగ్రేటెడ్ రోడ్డు ఆక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్) వంటివి పరిశీలించి ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ వెంటనే సిద్ధం చేసి, నెల రోజులలో మార్పు చూపించాలని అన్నారు. నగర పరిధిలో నూతన రోడ్లు వేసే సమయంలో ఖచ్చితంగా డ్రైయిన్ కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రోడ్డుపై దుమ్ము అధికంగా ఉండటం వల్ల గాలి నాణ్యత కూడా తగ్గుతుందని అన్నారు. ఖమ్మం బైపాస్ రోడ్ దానవాయిగూడెం నుండి రామన్నపేట ఆర్ అండ్ బీ రోడ్డు నూతనంగా ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దానవాయిగూడెంలో టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) మరమ్మత్తు పనులకు సంబంధించి పిల్లలకు ఇచ్చిన మాట మేరకు మంత్రివర్యులు 3 కోట్ల 80 లక్షల కేటాయించడం జరిగిందని, అట్టి నిధులతో కాంపౌండ్ వాల్, ల్యాండ్ ఫిల్లింగ్, జనరేటర్ ఏర్పాటు, స్పోర్ట్స్ ఇన్ ఫ్రా (వాలీ బాల్ కోర్టు) కల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు.విద్యార్థినులకు అవసరమైన వసతులు ఉండేలా భవనంలో మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, ఇఇ పవార్,పబ్లిక్ హెల్త్ ఇ ఇ రంజిత్,విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, మునిసిపల్ డిఇ ధరణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# బాల్యవివాహాల నిర్మూలన పై విస్తృత ప్రచారం చేయండి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 14, ప్రజా జ్యోతి
భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను కలెక్టర్ తన చాంబర్లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని తెలంగాణ రాష్ట్ర లక్ష్యం లో భాగంగా భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కేలా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు . స్వయం సహాయక బృందాల వారు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మహిళలు ఈ బాల్య వివాహ నిర్మూలన ప్రచారోద్యమంలో కీలక భూమిక పోషించాలని, మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆయన పిలుపునిచ్చారు.
ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని, ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన, సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు ,
బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. జిల్లా బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమం లో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ , టీం సభ్యులు మాన్సింగ్, జ్యోతి, మోహన్ ,మౌనిక తదితరులు పాల్గొన్నారు

# పుస్తకాలే విద్యార్థుల భవిష్యత్‌కు దారి చూపుతాయి - నాగరాజ శేఖర్

## పిల్లల చురుకుదనంతో బాలల దినోత్సవ వేడుకలు సందడిగా

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 14,ప్రజా జ్యోతి:
అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట, రజబలినగర్ పాఠశాలలను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్ శుక్రవారం పర్యవేక్షించారు. జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ సూచనల మేరకు నిర్వహించిన తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాలను పరిశీలించారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరై విద్యార్థుల విద్యార్జన పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. ఎర్రగుంట కార్యక్రమం అనంతరం రజబలినగర్ గుతికోయ ఆవాస ప్రాంతంలోని మండల పరిషత్ పాఠశాలను మండల విద్యాశాఖాధి



కారి ఉండేటి ఆనంద కుమార్‌తో కలిసి సందర్శించారు. అక్కడ బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థులతో కేక్ కట్ చేసి, డ్రాయింగ్ పుస్తకాలు, రంగు పెన్సిల్లులు, లైబ్రరీ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు.
ఈ సందర్భంగా నాగరాజ శేఖర్ మాట్లాడుతూ, “నెహ్రూలాగా పుస్తకాలను చదవడం అలవాటు చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి” అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండలంలోని అనేక పాఠశాలో స్వయం పాలనా దినోత్సవం విజయవంతంగా నిర్వహించబడిందని శాఖాధికారి ఆనంద కుమార్ తెలిపారు.
కార్యక్రమాల్లో ఎర్రగుంట తల్లిదండ్రులు, రజబలినగర్ ఆవాస నివాసి మహేశ్, ఉపాధ్యాయులు బి. వెంకటేశ్వరరావు, లకవాత్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

# గుంపెన పిఏసిఎస్‌లో సహకార వారోత్సవాల ప్రారంభం

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 11, ప్రజా జ్యోతి:
గుంపెన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు సహకార జెండా ఎగరవేశారు.
కార్యక్రమంలో డైరెక్టర్లు పోట్రు వెంకటేశ్వరావు, గాలం కాటమరాజు, దావా వెంకట రామయ్య, సంఘ సెక్రటరీ కె. శ్రీనివాసరావు, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.
సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న రుణాలు, ఎరువులు, విత్తనాల పంపిణీపై అధికారులు వివరాలు తెలియజేశారు. సహకార వ్యవస్థ బలపడితే గ్రామీణ రైతుల ఆర్థికస్థితి మెరుగవుతుందని మాట్లాడారు. రైతులు సంఘాన్ని మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.
ఈ నెల 14 నుంచి 20 వరకు వివిధ కార్యక్రమాలతో సహకార వారోత్సవాలు కొనసాగనున్నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.



## నియోజకవర్గం ప్రజల వెన్నంటే ఉంటా

మొదటిపేజీ తరువాయి..

హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో తనను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలుపించినందుకు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు. ఎంతో కష్టపడి జూబ్లీహిల్స్ కార్యకర్తలు తనను గెలిపించుకున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా అని పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన సమయంలో కక్ష పూరిత రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. కానీ తాను అలాంటి రాజకీయాలు చెయ్యనన్నారు. అందరితో కలుపుకొని వెళ్లి.. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మన ప్రాంత సమస్యలు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. తనను, తన కుటుంబం వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ ఓట్లు అడిగారని.. అందుకు జూబ్లీహిల్స్ ప్రజలు గట్టిగా సమాధానం ఇచ్చారన్నారు. ఈ



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. రిగ్గింగ్, దౌర్జన్యం అనేవి తప్పుడు మాటలని నవీన్ యాదవ్ వ్యాఖ్యానించారు. మరోవైపు.. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంపై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ దౌర్జన్యాలు, రిగ్గింగ్ వల్లే ఆ పార్టీ అభ్యర్థికి ఈ విజయం సొంతమైందంటూ విమర్శించింది. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్ పై విధంగా స్పందించారు. వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 100 సీట్లు గెలుస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడంతో నిజామాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నేరవేరుస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపు కాంగ్రెస్ పాలనకు నిదర్శమని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల విజయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ వరుస విజయాలు సాధిస్తోందన్నారు. వచ్చే 8 ఏండ్లు తెలంగాణలో మేమే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటింగ్ శాతం తక్కువ నమోదు కావడం అవ్వడం బాధాకరమన్నారు. ఓటింగ్ శాతం తగ్గడం మంచి పరిణామం కాదని అన్నారు. యువత ఓటు హక్కును వినిగించుకోలేదన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని.. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో విలువైనదని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం బీజేపీ పని చేసిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటైనా.. కాంగ్రెస్ పార్టీ మంచి మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం కాంగ్రెస్ కార్యకర్తలకు అంకితం ఇస్తామని ప్రకటించారు.

## నేడు బీహార్.. రేపు బెంగాల్

### బీహార్‌లో సొంతంగా 92 స్థానాల్లో గెలుపు
### జూబ్లీహిల్స్‌లో గెలిచింది ఎఐఎం మాత్రమే
### మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి

హైదరాబాద్,నవంబర్14(ప్రజాజ్యోతి): నేడు బిహార్‌లో విజయం సాధించామని.. రేపు పశ్చిమ బెంగాల్‌లో సైతం బీజేపీ విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడారు. బిహార్‌లో స్వతహాగా బీజేపీ 92 స్థానాల్లో గెలిచిందన్నారు. ఇక బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పని అయిపోయిందని.. ఇక ఆయన పబ్జి ఆడుకోవాలంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచింది ఎంఐఎం అభ్యర్థి అని చెప్పారు. తెలంగాణలో హిందూ సమాజం ఒక్కటి కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత ఎవరు అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రధాన ప్రతిపక్ష నేత ఎలా అవుతారంటూ కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ రాకపోయినా వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఎన్డీయేకు బిహార్ ప్రజలు పట్టం కట్టారని టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితం అయ్యిందని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంఐఎం మద్దతుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిందన్నారు. హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బీజేపీ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావంచన పాలనపై పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఓట్లు చోరీ చేస్తుందని మండిపడ్డారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలంటూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన హితవు పలికారు.

# నిర్లక్ష్యం నుంచి ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశ నిర్మాణం వరకు భారతదేశ గిరిజన పునరుజ్జీవనం

హైదరాబాద్(ప్రజాజ్యోతి): దశాబ్దం క్రితం భారతదేశంలో 'గిరిజన' అనే పదం తరచుగా వెనుకబాటుతనం, పాఠశాలలు లేని మారుమూల గ్రామాలు, నీటి కోసం మైళ్ల దూరం నడిచే తల్లులు, అవకాశాల కోసం అడవులను విడిచిపెట్టి వెళ్లే యువత వంటి పరిస్థితులను గుర్తు చేసేది. అయితే ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో ఈ కథ మారింది. మనుగడ నుండి విజయం దిశగా ప్రయాణం కొనసాగింది.

ఒకప్పుడు భారత్‌లో విస్మరణకు గురైన గిరిజనులు నేడు దేశ వృద్ధి, ఆత్మగౌరవానికి ఆధారంగా నిలుస్తున్నారు. గిరిజన సాధికారత అనేది కేవలం ఒక నినాదంగానే కాకుండా మొదటిసారిగా న్యాయం, గౌరవం, అవకాశాల పునాదులపై నిర్మించిన చైతన్యవంతమైన ఉద్యమంగా రూపుదాల్చింది.

**విస్మరణ నుంచి అభివృద్ధి కేంద్రంగా గిరిజనులు:**

2014లో ప్రధాని నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు చేపట్టే నాటికి భారత్‌లో గిరిజన అభివృద్ధి కేవలం ఒక మంత్రిత్వ శాఖతో చాలా తక్కువగా రూ. 4,498 కోట్ల బడ్జెట్‌తో కూడిన సంకుచిత విధానానికే పరిమితమైంది. అయితే గత దశాబ్ద కాలంలో ఈ దృక్పథం ఒక జాతీయ స్థాయి ఉద్యమంగా పరిఢవిల్లింది. నేడు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక (డీఏపీఎస్టీ) కింద ఏకంగా 42 మంత్రిత్వ శాఖలు గిరిజన సంక్షేమానికి క్రియాశీలకంగా నిధులు కేటాయిస్తున్నాయి. ఫలితంగా గిరిజనులకు సంబంధించిన 2014లో ఉన్న రూ. 24,000 కోట్ల వ్యయం 2024–25 నాటికి ఏకంగా రూ. 1.25 లక్షల కోట్లకు అంటే సుమారు ఐదు రెట్లు పెరిగింది. సమ్మిళిత వృద్ధిపై ప్రభుత్వ నిబద్ధత లోతుగా పాతుకుపోయిందనడానికి నిదర్శనంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ బడ్జెట్ ఒక్కటే రూ. 13,000 కోట్లకు అంటే మూడు రెట్లు పెరిగింది. విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి, పారిశుద్ధ్యం వంటి కీలక రంగాలలో 200కు పైగా పథకాలను డీఏపీఎస్టీ చేపడుతోంది. ప్రభుత్వంలోని ప్రతి విభాగం గిరిజన పురోగతిలో పాలుపంచుకునేలా ఇవి చూసుకుంటున్నాయి. అటవీ హక్కుల చట్టం కింద 25 లక్షల పట్టాల పంపిణీ అయినా.. లేదా పీఎంఏవై 2.0 కింద గిరిజన కుటుంబాల కోసం నిర్మించిన 1.11 లక్షల గృహాలు అయినా.. ప్రధాని మోదీ నాయకత్వంలో ఈ దశాబ్దం గిరిజన సంక్షేమాన్ని నామమాత్రపు ఎజెండా స్థాయి నుంచి కేంద్ర ప్రభుత్వ ప్రధాన జాతీయ ప్రాధాన్యతగా మార్చివేసింది.

**పీఎం జన్మన్, పీఎం జుగా: ఇంటింటికీ వికాసం**

భారత గిరిజన అభివృద్ధి చరిత్రలో ప్రధానమంత్రి జన్‌జాతి ఉన్నత్ గ్రామ్ అభియాన్ (పీఎం జుగా) ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. రూ. 79,156 కోట్ల భారీ కేటాయింపుతో 17 మంత్రిత్వ శాఖల సంయుక్త సామర్థ్యాన్ని ఉపయోగించుకుంటూ ఈ బృహత్తర కార్యక్రమం.. 2029 నాటికి గిరిజనులు ప్రధానంగా నివసించే 63,843 గ్రామాలను మరియు 112 ఆకాంక్ష జిల్లాల చేరుకోవాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఆయా ప్రాంతాల్లో గృహవసతి, ఆరోగ్యం, విద్య, అనుసంధానత వంటి ప్రాథమిక అంశాలలో దశాబ్దాలుగా పేరుకుపోయిన లోటుపాట్లను ఈ పథకం సమర్థవంతంగా తొలగించనుంది.

**కేవలం ఒక్క సంవత్సరంలోనే గిరిజన ప్రాంతాల వికాసం**

★ 4 లక్షలకు పైగా పక్కా గృహాల నిర్మాణం పూర్తి అయింది.
★ 700 వరకు హాస్టళ్ల నిర్మాణం జరుగుతోంది.
★ 70 మొబైల్ వైద్యారోగ్య యూనిట్లు ఇప్పుడు మారుమూల ప్రాంతాల్లో కూడా వైద్య సేవలను అందిస్తున్నాయి.
★ 26,500కు పైగా గ్రామాలకు పైపుల ద్వారా త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.
★ 8,600కు పైగా గృహాలకు విద్యుత్ కనెక్షన్లు అందాయి.
★ సుమారు 2,200 గ్రామాలు ఇప్పుడు మొబైల్ నెట్‌వర్క్‌ల ద్వారా అనుసంధానమయ్యాయి. 280కు పైగా అంగన్‌వాడీ కేంద్రాలు శిశు సంరక్షణ, పౌష్టికాహారాన్ని అందిస్తూ భావి భారత పౌరులకు సాధికారత కల్పిస్తున్నాయి.

పీఎం జన్మన్ పథకం 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఉన్న 75 అత్యంత వెనుకబడిన గిరిజన సమూహాల (పీవీటీజీ) అభివృద్ధిపై దృష్టి సారించింది. రూ. 24,104 కోట్ల బడ్జెట్‌తో రూపొందించిన ఈ మిషన్ అత్యంత మారుమూల ప్రాంతాలలోని గిరిజన సమూహాలు సైతం వెనుకబడకుండా చూసుకుంటూ కింది విభాగాల్లో సమ్మిళిత పురోగతిని వేగవంతం చేస్తోంది.

★ 90,000కు పైగా పక్కా గృహాల నిర్మాణం పూర్తైంది.
★ 92,000కు పైగా గృహాలకు విద్యుత్ సౌకర్యం అందింది.
★ ఇంటి వద్దకే ఆరోగ్య సంరక్షణ అందించేందుకు సుమారు 700 మొబైల్



వైద్య యూనిట్లను మంజూరు చేశారు.
★పైపుల ద్వారా దాదాపు 6,700 గ్రామాలకు నీటి సరఫరా అందింది. ఇప్పుడు 1,000 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ఏ గ్రామం మరీ దూరంగా లేదని, ఏ సమూహం మరీ చిన్నది కాదని, ప్రతి ఒక్కరూ దేశ ప్రగతిలో భాగస్వాములు అయ్యేలా చూడాలనే మోదీ ప్రభుత్వ సంకల్పాన్ని ఈ రెండు ముఖ్యమైన మిషన్లు (పీఎం జన్మన్, పీఎం జుగా) నిరూపిస్తున్నాయి. ఇది వికసిత భారత్ కలను క్షేత్రస్థాయిలో వాస్తవంగా మారుస్తోంది.

**సీడ్ పథకం: డీ–నోటిఫైడ్ గిరిజన వర్గాల్లో పరివర్తన**

డి–నోటిఫైడ్, సంచార, అప్పుడప్పుడు సంచారంలో ఉండే తెగలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో 2019లో మోదీ ప్రభుత్వం.. డీఎన్టీల అభివృద్ధి, సంక్షేమ బోర్డు కింద సీడ్ పథకాన్ని ప్రారంభించింది. అప్పటి నుంచి రూ. 53 కోట్లకు పైగా నిధులు విడుదలయ్యాయి. తద్వారా 53,000 మందికి పైగా లబ్ధి పొందారు. జీవనోపాధి మద్దతుతో 46,000 మంది, ఉచిత కోచింగ్‌తో 551 మంది, ఆరోగ్య బీమాతో 7,000 మంది ప్రయోజనం పొందారు. ఇది భారత్‌లో అత్యంత విస్మరణకు గురైన వర్గాల సాధికారతకు ఒక చారిత్రాత్మక పథకంగా నిలుస్తోంది.

**విద్య: ఉజ్వల భవిష్యత్తుకు వారధి**

2013–14లో గిరిజన పిల్లలకు అవకాశాలు చాలా తక్కువగా ఉండేవి. అప్పుడు కేవలం 119 ఏకలవ్య మోడల్ అవాస పాఠశాలలు మాత్రమే ఉండేవి. ఇందులో 34,000 మంది విద్యార్థులు ఉండేవారు. పరిమిత ఆర్థిక సహాయం కారణంగా చాలా మంది కలలు నెరవేర్చుకోలేకపోయారు. పది సంవత్సరాల తర్వాత ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2025 నాటికి భారత్‌లో 479 ఈఎంఆర్ఎస్‌లు 1.38 లక్షల మంది యువత భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయి. వీరిలో చాలా మంది మొదటి తరం విద్యనభ్యసిస్తున్నవారు. వీళ్లంతా దేశంలోని అత్యంత మారుమూల ప్రాంతాల నుంచి వచ్చారు.

ఈ విద్యా విప్లవానికి మరింత బలం చేకూరుస్తూ గత పది సంవత్సరాలలో ప్రభుత్వం రూ. 22,000 కోట్లకు పైగా ఉపకార వేతనాలను అందించింది. నిధుల కొరత కారణంగా ఏ గిరిజన విద్యార్థి కూడా వెనుకబడకుండా ఇది భరోసా కల్పించింది. 2013–14 నాడు కేవలం 18 లక్షల మందికే ఉపకార వేతనాలు అందేవి. ఇందులో భారీ పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం ప్రతి ఏడాది దాదాపు 30 లక్షల మంది గిరిజన విద్యార్థులు ఉపకార వేతనాలను అందుకుంటున్నారు. ఇది గిరిజనుల ఆశయాలను విజయాలుగా, విద్యను నిజమైన సాధికారతగా మారుస్తోంది.

**ఆరోగ్యం, గౌరవం, ఆశ**

2014లో, గిరిజన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ పరిమితంగా, అసమానంగా ఉండేది. ఆరోగ్య కేంద్రాలు తక్కువగా, నిపుణుల సేవలు అతి స్వల్పంగా, వ్యాధి నిర్ధారణ పరీక్షలు దాదాపు లేనట్లుగా ఉండేవి. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో లక్షిత మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు ప్రత్యేక మిషన్ల ద్వారా ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గతంలో ఒక ఆరోగ్య ఉప కేంద్రం 5,000 మందికి, ఒక పీహెచ్‌సీ30,000 మందికి, ఒక సీహెచ్‌సీ 1.2 లక్షల మందికి సేవలు అందించేవి. కొండ, గిరిజన ప్రాంతాలలో విషయంలో ఈ ప్రమాణాలను సడలించారు. ఆయా ప్రాంతాల్లో ఈ కేంద్రాలు వరుసగా 3,000, 20,000, 80,000 మందికి సేవలు అందించేలా నిబంధనలను రూపొందించారు. దీంతో మారుమూల ప్రాంతాల్లో సైతం ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి వచ్చింది.

★ పీవీటీజీలకు ఉద్దేశించిన 694 యూనిట్లతో సహా 1,498 మొబైల్ వైద్యారోగ్య యూనిట్లు ఇప్పుడు ఇంటి గడప వద్దకే ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్నాయి.
★ జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన మిషన్ కింద గిరిజన ప్రాంతాల్లో 6.47 కోట్ల ఆరోగ్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.
★ గ్రామీణ, గిరిజన మహిళల ఆరోగ్యానికి సంబంధించిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్.. నిపుణులను మారుమూల ప్రాంతాలకు తరలించి ప్రపంచ రికార్డులు సృష్టించింది. ఒక నెలలో 3.21 కోట్ల ఆరోగ్య నమోదులు, ఒక వారంలో 9.94 లక్షల రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, 1.25 లక్షల కీలక ఆరోగ్య పరీక్షలు వంటి ఘనతలు సృష్టించింది. ఈ చర్యలు గిరిజన ఆరోగ్య సంరక్షణను విస్మరణ నుంచి సమ్మిళిత, నివారణ–కేంద్రీకృత స్థాయికి తీసుకురావడంలో సాధించిన చారిత్రాత్మక పురోగతిని తెలియజేస్తున్నాయి.

**గిరిజన జీవనోపాధి, వ్యవస్థాపకతకు మద్దతు**

ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో గిరిజనుల జీవనోపాధి కూడా పూర్తిగా మారిపోయింది.

★ 4,550కి పైగా వన ధన్ వికాస్ కేంద్రాలను మంజూరు చేశారు. వీటి ద్వారా 12.8 లక్షల గిరిజనులు లబ్ధి పొందారు. వీళ్లు రూ. 129 కోట్ల విలువైన విక్రయాలు చేశారు. వీటి ద్వారా 37,000 మందికి పైగా వ్యవస్థాపన విషయంలో శిక్షణ పొందారు. ఈ వ్యవస్థాపకులలో 85 శాతం మహిళలే ఉండటం విశేషం.
★ ట్రైఫెడ్, ఎన్ఎస్‌టీఎఫ్‌డీసీ ద్వారా గిరిజన వ్యవస్థాపకత అనేది కొత్త ఉత్తేజాన్ని పొందింది. 117 ఔట్‌లెట్ల ద్వారా 13,000కు పైగా గిరిజన ఉత్పత్తులను ట్రైఫెడ్ మార్కెటింగ్ చేస్తోంది. గిరిజన వ్యాపారాలను బలోపేతం చేయడానికి ఎన్ఎస్‌టీఎఫ్‌డీసీ.. 2020–25 మధ్య రూ. 16,650 కోట్ల రుణాలను పంపిణీ చేసింది.
★ ఇది మాత్రమే కాకుండా 'ధర్తి ఆబా ట్రైబ్ ప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా గిరిజన అంకురాలు వస్తున్నాయి. రూ. 50 కోట్ల ఇన్నోవేషన్ ఫండ్, ఐఐటీలు– ఐఐఎంల నుంచి మార్గదర్శకత్వంతో ఈ అంకురాలు గిరిజన వ్యాపారాలకు కొత్త నిర్వచనం ఇస్తున్నాయి.

సిక్కింలో ఎకో–టూరిజం నుంచి నాగాలాండ్‌లో ఆర్గానిక్ ఆరోగ్య సంరక్షణ బ్రాండ్‌ల వరకు ఇవి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

# అఖండ మెజారిటీ

మొదటిపేజీ తరువాయి..

పోటీ చేయగా, కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని ఎల్‌జేపీ–రామ్‌విలాస్ పార్టీ 29 చోట్ల బరిలో నిలిచింది. హిందూస్థానీ ఆవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్‌మోర్చాలు చెరో 6 స్థానాల్లో పోటీ చేశాయి.బీజేపీ 90, జేడీయూ 85, ఎల్జేపీ–రామ్‌విలాస్ పార్టీ 19 స్థానాల్లో గెలుపొందాయి. హిందూస్తానీ ఆవామ్ మోర్చా 5, రాష్ట్రీయ లోక్‌మోర్చా 4 చోట్ల విజయం సాధించాయి. ఉపముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత సామ్రాట్ చౌదరీ తారాపూర్‌లో 45,843 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, మరో డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా లఖిసరాయ్‌లో విజయ ఢంకా మోగించారు. దానాపూర్‌లో రామ్ కృపాల్ యాదవ్ 29,133 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జానపద గాయని, బీజేపీ అభ్యర్థి మైథిలీఠాకూర్ అలీనగర్ నుంచి విజయం సాధించారు. ఆమెకు సామాజిక మాధ్యమాల్లో భారీ ఫాలోయింగ్ ఉంది. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా శబరిని ఉద్దేశిస్తూ మైథిలీ పాడిన పాటను ప్రధాని అభినందించారు కూడా. ఎన్నికల సమయంలో హత్య కేసులో అరెస్ట్ అయ్యి జైల్లో ఉన్న జేడీయూ అభ్యర్థి అనంత్ కుమార్ సింగ్ మొకామా నియోజకవర్గంలో 28వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మహాగఠ్‌బంధన్ ఈ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసింది. కేవలం 33 స్థానాల్లో మాత్రమే ఆ కూటమి ప్రభావం చూపగలిగింది. మహాకూటమిలో అతిపెద్ద పార్టీ అయిన ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ 24 స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది. అయితే గుడ్డిలో మెల్ల నయం అన్నట్లుగా మహాగఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి లాలూప్రసాద్ యాదవ్ కుమారుడు తేజస్వీ యాదవ్ రాఘోపూర్‌లో 14వేలకు పైగా మెజారిటీతో గెలుపొందారు. ఆ నియోజకవర్గంలో ఆయనకు ఇది వరుసగా మూడో విజయం కావడం గమనార్హం. ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే, ఆ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేయగా, కేవలం 6 సీట్లు మాత్రమే పొంది ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. విపక్ష కూటమిలోని వామపక్ష పార్టీల్లో సీపీఐ(ఎం) ఒక స్థానంలో, సీపీఐ–ఎంఎల్ 2 స్థానాల్లో, ఐఐపీ ఒక స్థానంతో సరిపెట్టుకున్నాయి. వికాసీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) అయితే కనీసం ఖాతా కూడా తెరవలేకపోయింది. కాగా లాలూ ప్రసాద్ యాదవ్ మరో కుమారుడు, జేజేడీ అభ్యర్థి తేజ్ ప్రతాప్ యాదవ్ మహువాలో పోటీ చేసి ఘోరంగా ఓడిపోయారు.ఇక ఏఐఎంఐఎం పార్టీ బిహార్‌లోని




ముస్లిం మెజారిటీ స్థానాల్లో తనదైన ముద్ర వేసి, ఐదు స్థానాల్లో గెలిచింది. బహుజన్ సమాజ్ పార్టీ ఒక స్థానంలో గెలుపొందింది. మరోవైపు మరోవైపు బిహార్ ఎన్నికల్లో మహాకూటమి కనీవినీ ఎరుగని రీతిలో పరాయజం పాలైంది. ఎగ్జిట్ పోల్స్ కూడా అంచనా వేయలేనంతగా చావుదెబ్బ తిన్నది. దీంతో 20 ఏళ్ల నీతీశ్ పాలనకు చరమగీతం పాడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకున్న మహాకూటమి ఆశలు పట్నా వేదికగా కూలిపోయాయి. గతంలో ఎన్నడూ లేనంతగా పరాభవాన్ని కూటమి పార్టీలు మూటగట్టుకున్నాయి. అయితే ఇంత ఘోర ఓటమికి కారణాలు లేకపోలేదు. కర్ణుడి చావుకు వంద కారణాలున్నట్లు బిహార్‌లో మహాగఠ్‌బంధన్ ఘోర పరాభవానికి కూడా అనేక కారణాలు కనిపిస్తున్నాయి. 20 ఏళ్లకుపైగా అధికారానికి దూరంగా ఉన్న ఆ కూటమి, ఈ సారి ప్రభుత్వ వ్యతిరేకతను తమ వైపు తిప్పుకోవడంలో పూర్తిగా విఫలమైంది. అంతర్గత విభేదాలు, వ్యూహాత్మక లోపాలు, ఓట్ల చీలిక సహా పలు అంశాలు కలిసి మహాగఠ్‌బంధన్ గెలుపు అవకాశాలను గాలిలో కలిపేశాయి. మహాగఠ్‌బంధన్ లోపల మొదటి నుంచే లుకలుకలు స్పష్టంగా కనిపించాయి. సీట్ల పంపకంపై భారీ వివాదం నెలకొంది. చివరకు ఆర్జేడీ 143, కాంగ్రెస్ 61, లెఫ్ట్ పార్టీలు, చిన్న పార్టీలకు మిగతా స్థానాలు ఇచ్చినా, అసంతృప్తి తగ్గలేదు. అంతే కాదు 12 నియోజకవర్గాల్లో కూటమి పార్టీలే పరస్పరం పోటీ పడ్డాయి. ఇది ప్రత్యక్షంగా ఓట్లను చీల్చి నష్టం మిగిల్చింది. ఎన్నికల ముందు నుంచే గొడవలు, అనుమానాలు ఉన్న కూటమిపై ప్రజలు పూర్తి నమ్మకం పెట్టుకోలేదు.ఎన్డీఏ మొదటి రోజునుంచే స్పష్టమైన వ్యూహంతో ముందుకెళ్లింది. మోదీ– నీతీశ్ కలయిక అభివృద్ధిం శాంతి అనే నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. లాలూ పాలనలో జరిగిన జంగిల్ రాజ్‌ను గుర్తుచేస్తూ ప్రస్తుతం ఉన్న శాంతి, చట్టవ్యవస్థ, అభివృద్ధి వీటిని తమ విజయాలుగా ప్రజలకు చూపించింది. రాజకీయ సందేశం సూటిగా, సమగ్రంగా ఉన్న ఎన్డీఏ ప్రచారంలో పూర్తిస్థాయి ఐక్యతను ప్రదర్శించింది. ఇక మహాగఠ్‌బంధన్ మాత్రం ఎవరి దారి వారే అన్నట్టు ప్రచారం చేసిన దృశ్యం ఓటర్లలో నమ్మకం తగ్గించింది.అంతేకాదు బిహార్ అభివృద్ధి చెందాలంటే ఎన్‌డీఏ కూటమి అధికారంలో ఉండాలని ప్రజల్లో నమ్మకం ఏర్పరిచింది. డబుల్ ఇంజిన్ సర్కారు ప్రచారం చేసేంది. ఎన్డీఏలో నీతీశ్ కీలకం– రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పథకాలతో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని నమ్మిన ప్రజలను నమ్మించారు. మోదీ కూడా పలుమార్లు బిహార్‌లో పర్యటించారు. కొన్ని వేల కోట్ల అభివృద్ధి పథకాలు చేపట్టారు. ఇవన్నీ మహా గఠ్ బంధన్‌కు ఓటమిలోకి లాగాయి.

### జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో
# ఉపఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతయింది. ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ ఘన విజయం సాధించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలో సైతం కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని వెల్లడించిన విషయం విదితమే. దీంతో ఓటమి చెందిన సునీత అధికార కాంగ్రెస్ తీరును తప్పుపట్టారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967